17వ వసంతంలోకి

సూర్య
నేటి దినపత్రిక
www.suryaa.com

చిత్తూరు | తిరుపతి

ఆదివారం | 14 జూలై 2024 | పేజీలు 8

# తిరుమలకు చేరుకున్న ఏపీ డీజీపీ

తిరుమల, మేజర్‌న్యూస్: తిరుమలలో పోలీస్ అతిధి గృహానికి చేరుకున్న ఆంధ్రప్రదేశ్ డీజీపీ తిరుమలరావు. డీజీపీకి స్వాగతం పలికిన పోలీసు అధికారులు. రేపు ఉదయం స్వామివారి సేవలో పాల్గొన్న ఏపీ రాష్ట్ర డీజీపీ



# కుట్రపూరితంగా మాజీ సీఎం జగన్‌పై కేసులు..

– టిడిపి కక్షపూరిత రాజకీయాలు మానుకోవాలి..
– రఘురామ ది వైఎస్ జగన్ మోహన్ రెడ్డిపై తప్పుడు ఫిర్యాదు అని
రాష్ట్ర కార్యదర్శి పిఎన్.నాగరాజు



**వి.కోట మేజర్‌న్యూస్:** రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే వైసిపి అధినేత మాజీ సీఎం జగన్మోహన్ రెడ్డిపై కుట్రపూరితంగా తప్పుడు కేసులు కేసులు నమోదు చేస్తున్నారని రాష్ట్ర కార్యదర్శి పిఎన్ నాగరాజు ఆరోపించారు. మాజీ ఎంపీ రఘు రామకృష్ణం రాజు ఫిర్యాదు మేరకు జగన్ మోహన్ రెడ్డిపై హత్యాయత్నం కేసు నమోదు చేయడానికి తీవ్రంగా ఖండిస్తున్నాం. గతంలో రఘురామ కృష్ణం రాజుపై నమోదైన కేసు తదనంతర పరిణామాలపై సుప్రీంకోర్టు విచారించిందని, ఇప్పుడు ఆ ఘటనపై మళ్ళీ కేసు నమోదు చేయడం ఖచ్చితంగా కుట్రలో భాగంగా భావిస్తునాం. వైఎస్ జగన్ మోహన్ రెడ్డితో పాటు కొందరు అధికారులపై ప్రభుత్వం తప్పుడు కేసులు పెట్టిందన్నారు. ఈ కేసుల వెనుక దురుద్దేశం రాజకీయ కక్ష మాత్రమే ఉందన్నారు. వ్యక్తిగత ద్వేషంతో రఘురామకృష్ణ రాజు ఫిర్యాదు చేశారన్నారు. సిఐడి అధికారులు రఘురామను హైదరాబాద్‌లో అరెస్ట్ చేసిన 24 గంటల్లో కోర్టుమందు ఉంచారని, అందులో ఎలాంటి తప్పు జరగలేదన్నారు. తనపై మాస్క్ పెట్టుకున్న గుర్తుతెలియని వ్యక్తులు దాడి చేసినట్టు రఘురామకృష్ణ రాజు మెజిస్ట్రేట్ ఇచ్చిన వాగ్మూలంలో స్వయంగా చెప్పారని గుర్తు

మిగతా 2లో

# గంజాయిపై ప్రత్యేక దృష్టి

-ప్రత్యేక టీమ్‌ంతో గంజాయిని అరికడతాం
- మైనర్ బాలికలపై అత్యాచారాలు నివారణకై ప్రత్యేక శ్రద్ధ
- పోలీసులు పౌరులకు మెరుగైన సేవతో జవాబుదారీగా నిలవాలి
- డీజీపీ ద్వారకా తిరుమలరావు



**తిరుపతి బ్యూరో మేజర్‌న్యూస్ :** సమాజంలో యువతను పట్టిపీడిస్తున్న గంజాయిపై ఎక్కువ ఫోకస్ పెడుతున్నామని, యాంటీ నార్కోటిక్ టాస్క్ ఫోర్స్ టీంలను ఏర్పాటు చేసి పూర్తిస్థాయిలో గంజాయి, మత్తు పదార్థాలను అరగడతామని రాష్ట్ర డైరెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్ (డిజిపి) ద్వారకా తిరుమలరావు తెలిపారు. శనివారం పోలీస్ అతిథి గృహం కన్ఫరెన్స్ హాల్లో అనంతపురం, కర్నూలు రేంజ్ జిల్లల ఎస్పీలతో డిజిపి ద్వారకా తిరుమలరావు నేర సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా డిజిపి అనంతపూర్, కర్నూల్ రేంజ్‌లో

మిగతా 2లో

## శ్రీవారి భక్తులకు మరింత పారదర్శకంగా దర్శనం, వసతి,

8లో



## తిరుపతి జిల్లా ఎస్పీగా ఎల్ సుబ్బారాయుడు

8లో



# పాఠశాల ఆట స్థలాన్ని కబ్జా చేసిన అధికార పార్టీ నేత!



బిఎన్ కండ్రిగ మండలం నెలవాయి గ్రామ పంచాయతీలో ఉన్న జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు సంబంధించిన 0.70 సెంట్ల ఆట స్థలాన్ని టీడీపీ నేత ఆక్రమించుకున్నాడు. దీనిపై స్కూల్ కమిటీ చైర్మన్ ధనుంజయులు, గ్రామస్థులు కొంత మంది కలిసి పలుమార్లు మండల అధికారులకు పిర్యాదు చేసినా పట్టించుకోవడం లేదని, పత్రికల్లో వార్త కథనాలకు కూడా స్పందించడం లేదని వాపోతున్నారు. 1976 సంవత్సరంలో కృష్ణమనాయుడు, రామానాయుడు అను వ్యక్తులు పాఠశాల అభివృద్ధికి విరాళంగా ఆ స్థలాన్ని కేటాయించినట్లు రాత పూర్వకంగా రాసిచ్చిన పత్రాలు ఉన్నప్పటికీ, వాటితో మాకు సంబంధం లేనట్లు అధికార పార్టీ అండతో నెలవాయి గ్రామానికి చెందిన ఓ టీడీపీ నేత పాఠశాలకు పక్కనే ఉన్నటువంటి ఆట స్థలాన్ని కబ్జా చేసి, యథేచ్ఛగా మట్టి తోలి తన సొంత స్థలంగా మార్చుకోవడానికి ప్రయత్నాలు చేస్తున్నారని ఆరోపించారు. మండలంలోని ఉన్నతాధికారులు ఈ విషయంపై స్పందించి పాఠశాలకు కేటాయించిన ఆ ఆట స్థలాన్ని పాఠశాలకే ఇవ్వాలని, లేకుంటే న్యాయం జరిగే వరకు పెద్ద ఎత్తున ఉద్యమం చేస్తామని విద్యార్థుల తల్లిదండ్రులు, గ్రామస్తులు తెలిపారు.

– బుచ్చినాయుడు కండ్రిగ, మేజర్‌న్యూస్



## చంద్రగిరి కోట పరిసరాల్లో తవ్వకాలు

- పురాతన కట్టడాల రాళ్లు లభ్యం
- జెసిబి పనులు నిలిపివేసిన ఆర్కియాలజీ అధికారులు



4లో

# గూడూరులో అగ్ని ప్రమాదం

4లో



పక్క భవనంతులు మీద నుండి మంటలు ఆర్పేందుకు శ్రమపడుతున్న ఫైర్ ఫైటర్స్

## కేంద్ర ఐఐటిలో పెండింగ్ పనుల పరిష్కార దిశగా చర్యలు

- జిల్లా కలెక్టర్ డా.ఎస్. వెంకటేశ్వర్

8లో



## కుట్రపూరితంగా మాజీ సీఎం జగన్‌పై కేసులు..

(మొదటిపేజీ తరువాయి...)
చేశారు. ఇప్పుడేమో కేసుల్లో జగన్ మోహన్‌రెడ్డి పేరు రాశారన్నారు. జగన్‌మోహన్‌రెడ్డిపై రఘురామకృష్ణ ద్వేషం పెంచుకొని మూడేళ్ల తర్వాత ఫిర్యాదు చేశారని అధికారులు పివి సునీల్, సీత రామాంజనేయులు తనపై దాడి చేస్తే అప్పట్లోనే కోర్టులో ఎందుకు చెప్పలేదని పిఎన్ నాగరాజు ప్రశ్నించారు. అప్పట్లో కోర్టు రఘురామకృష్ణను వైద్య పరీక్షలకు పంపించిందన్నారు. గాయాలు ఏమీ లేవని వైద్యులు నివేదిక ఇచ్చారన్నారు. ఒక కేసులో 77 రోజుల తర్వాత ఇచ్చిన సాక్షాన్ని చెల్లదని సుప్రీంకోర్టు చెప్పిందని మూడేళ్ల తర్వాత రఘురామ కేసులో జగన్ మోహన్ రెడ్డి ఇతర అధికారులపై ఎలా కేసు నమోదు చేస్తారని నాగరాజు ఖండించారు. టిడిపి ఎన్నికల్లో ఇచ్చిన సూపర్ సిక్స్ హామీలకు ఆకర్షితులైన ప్రజలు ఈ కూటమి ప్రభుత్వం వస్తే తమకు ఇంకా మంచి సంక్షేమం అందుతుందని ఆశించి ఈ ప్రభుత్వానికి ప్రజలు పట్టం కట్టారు. ప్రజలకు వైసిపి ప్రభుత్వం కంటే.. కూటమి ప్రభుత్వం మెరుగైన పాలన అందించాల్సింది పోయి ప్రతిపక్షాలపై తప్పుడు కేసులతో కుట్ర కోణంలో ఇలాంటి తప్పుడు చర్యలకు పాల్పడటాని తీవ్రంగా ఖండిస్తున్నాం.

## మాజీ సీఎం జగన్ ను కలిసిన మహేందర్ రెడ్డి



**గూడూరు రూరల్ మేజర్‌న్యూస్:** ఏపీ మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డిని గూడూరు మండలం నెల్లటూరు గ్రామానికి చెందిన జగనన్న సేవా సమితి వ్యవస్థాపక అధ్యక్షుడు,వైసీపీ స్టేట్ జాయింట్ సెక్రటరీ వూటుకూరు మహేంద్ర రెడ్డి శనివారం తాడేపల్లి జగన్ మోహన్ రెడ్డి కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిశారు.మండలంలోని వైసిపి నాయకులు అంతా వైసిపి గెలుపు కోసం ఎంతో కష్టపడ్డారని ఒక్కసారిగా వైసిపి ఓటమి పాలు అవ్వడంతో వారందరూ ఎంతో నిరాశతో ఉన్నారని ఆయన జగన్ తెలిపారని దానికి జగన్మోహన్ రెడ్డి స్పందించి ఎవరు నిరాశ చందవద్దని నాయకులకు కార్యకర్తలకు ఎల్లప్పుడూ తాను అండగా ఉంటానని సమయం ఉన్నప్పుడు వారిని నేరుగా తన వద్దకు తీసుకో రావచ్చని ఆయనకు తెలిపారని ఆయన పేర్కొన్నారు.ఈయన వెంట వైస్ ఎంపీపి శ్రీనివాసులు రెడ్డి ఉన్నారు.

## ఘనంగా నగర సంకీర్తన



**తిరుపతి ఎడ్యుకేషన్ మేజర్ న్యూస్ :** శ్రీవారి దర్శనార్థం తిరుమలకు వచ్చే భక్తులలో మరింత భక్తి భావం పెంచి నగర కీర్తి ప్రతిష్టలు పెంచడానికి నగర సంకీర్తన దోహదపడుతుందని సంకీర్తన మండల సభ్యులు కిషోర్ కుమార్ తెలిపారు. నగరంలో భక్తి భావం మరింత పెరగాలని ఆధ్యాత్మిక వాతావరణంలో ప్రజలు నివసించాలన్న సంకల్పంతో రాయలసీమ రంగస్థలి చైర్మన్ గుండాల గోపీనాథ్ రెడ్డి నగర సంకీర్తన మండలినీ ఏర్పాటు చేశారు. ప్రతి శనివారం భజన మండలి కళాకారుల చేత సంకీర్తన గోష్టి నిర్వహిస్తున్నారు. అందులో భాగంగా శనివారం ఉదయం భజన మండలి కళాకారులు సాంప్రదాయ వస్త్రాలతో స్థానిక గోవిందరాజు స్వామి ఆలయం నుంచి నాలుగు మాడ వీధుల్లో నగర సంకీర్తన చేపట్టారు. అనంతరం భక్తులకు అన్న ప్రసాదాలు వితరణ చేశారు. ఈ కార్యక్రమంలో సుశీల, ముని కుమారి, పద్మావతి, జయమ్మ, కల్పన, ఉషారాణి, భారత్, పార్వతి, ధనలక్ష్మి, నిర్మలవాసు రెడ్డి, మునినాథారెడ్డి, కాస్ప పద్నాభం, చంద్ర బాబు నాయుడు, కొండె చెంగారెడ్డి, శంబూలో హరినాద్, పొన్నాల జేజిరెడ్డి, సుబ్రహ్మణ్యం రెడ్డి, పార్వతి, పద్మ, ఉషారాణి, కల్పన, జయమ్మ, మునికుమారి, సుశీల, మహాలక్ష్మి, నరసింహారెడ్డి, నాగరాజు, రాజశేఖర్ రెడ్డి, వాసు, సాయిరెడ్డి, కళాకారులు పాల్గొన్నారు.

## కాంక్రీట్ మిల్లర్ ప్రమాదంలో కుమ్మరిపాలెం వాసి దుర్మరణం



**చిట్టమూరు మేజర్‌న్యూస్:** కుటుంబ పోషణకు పట్టణ ప్రాంతాలకు వెళ్లి జీవనం కొనసాగిస్తున్న చిట్టమూరు మండలానికి చెందిన పలువురు ప్రమాదాల బారీన పడి మృత్యువాత పడుతున్నారు. శనివారం చిట్టమూరు మండలం కుమ్మరిపాలెంకు చెందిన ఎర్ర బోతు ఇందిరమ్మ(46) సూళ్లూరుపేట పట్టణంలో స్లాబ్ కాంక్రీట్ పనుల నిమిత్తం వెళ్లి మిల్లర్ ప్రమాదంలో మృతి చెందిన దారుణ ఘటన చోటుచేసుకుంది.స్థానికుల కథనం మేరకు వివరాలిలా ఉన్నాయి.స్థానికులతో కలిసి రోజులాగే ఇందిరమ్మ శనివారం తన చిన్న కుమారుడుతో సూళ్లూరుపేటలో భవన నిర్మాణ పనులకు కూలిగా వెళ్ళింది.శ్లాబ్ కాంక్రీట్ పనిలో మిల్లర్ సమీపంలో పనిచేస్తుండగా ప్రమాదవశాత్తు తల వెంట్రుకలు,చీర మిల్లర్ హ్యాండిల్ కు తగులుకోవడంతో ఇందిరమ్మ తల,మొండెం వేరైనా దారుణ ఘటన క్షణాల్లో జరిగిపోయిందన్నారు. ఇందిరమ్మ మరణ వార్త తెలియగానే స్థానికులు, బంధువులు ఘటన స్థలానికి చేరుకున్నారు. కుమ్మరిపాలెంలో విషాదఛాయలు అలుముకున్నాయి. గడచిన నాలుగేళ్లలో ప్రమాదాల బారీన పడి 8మంది ప్రాణాలు కోల్పోయామన్నారు.రోడ్డు,బస్సు సౌకర్యం లేక 7మంది ప్రమాదాల భారీన పడి మృతి చెందగా,ఉపాధి లేక కూలి పనులకు వెళ్లిన ఇందిరమ్మ నేడు మృతి చెందిందని ఆరోపించారు.ప్రమాద ఘటన పలువురిని కలచివేసింది.ఇందిరమ్మ మృతితో గ్రామంలో విషాదఛాయలు అలుముకున్నాయి.మృతురాలికి భర్త,ఇద్దరు పిల్లలు ఉన్నారు.

# గంజాయిపై ప్రత్యేక దృష్టి



(మొదటిపేజీ తరువాయి...)
నేరాల అదుపు, శాంతి భద్రతలను కాపాడే విధానం, స్థానిక సమస్యలపై అన్ని జిల్లాల అధికారులతో కూలంకుషంగా చర్చించారు. ఈ సందర్భంగా డిజిపి మాట్లాడుతూ కొంతకాలంగా జిల్లాల్లో ఉన్న సవాళ్లపై సుదీర్ఘంగా చర్చించారు. సమర్థవంతంగా విధులు నిర్వర్తించడానికి అవసరమైన కొన్ని లేవని, ముఖ్యంగా ఉన్న వాహనాలు పాత పడ్డాయన్నారు. అవి త్వరలో సమకూర్చేందుకు చర్యలు చేపడతామన్నారు. చిన్న చిన్న విషయంలో ఒక ప్లాన్ ప్రకారం వెళ్లి సరి చేసుకుంటూ సిబ్బంది సంక్షేమాన్ని కూడా చర్యలు తీసుకుంటామని తెలిపారు. క్షేత్రస్థాయిలో బేసిక్ పోలీసులతోపాటు అధికారులు సైతం అదే స్థాయిలో పనులు చేసుకోవాలన్నారు. త్వరలో పోలీస్ రిక్రూట్మెంట్ చేపడతామని, అందుకు కొంత సమయం పడుతుందన్నారు. ప్రతి ఒక్కరూ చట్టాన్ని దుర్వినియోగం చేయకుండా గౌరవిస్తూ మానవ హక్కులను పరిరక్షించాలని కోరారు. ప్రస్తుతం గంజాయి మీద నూరు రోజులు ప్రణాళిక రూపొందించడంతోపాటు దీనిపై ప్రజలకు పిల్లలకు అవగాహన కల్పిస్తామన్నారు. ప్రతి జిల్లాలో సవాళ్లను పోలీసులు సమర్థవంతంగా ఎదుర్కోవాలని పిలుపునిచ్చారు. మైనర్ బాలికలపై జరుగుతున్న అత్యాచారాలను అరికట్టేందుకు ప్రత్యేక శ్రద్ధ పట్టాలన్నారు. పోలీసులు నైపుణ్యాలను పెంపొందించుకొని పనితీరును మెరుగుపరుచుకోవాలన్నారు. అమాయక గిరిజనుల వాడుకుని గంజాయి సాగు చేయిస్తున్నారు. దాని పై ప్రత్యేక దృష్టి సారించి త్వరలోనే అరికడతామన్నారు. నూతన చట్టాలపై ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. ఈ సమావేశంలో అనంతపురం రేంజ్ డీఐజీ డాక్టర్ షెముషి బాజ్పేయి, తిరుపతి జిల్లా ఎస్పీవి. హర్షవర్ధన్ రాజు, అన్నమయ్య జిల్లా ఎస్పీ కృష్ణారావు, కర్నూలు జిల్లా ఎస్పీ కృష్ణ కాంత్ పటేల్, కడప జిల్లా ఎస్పీ సిద్ధార్థ కౌశల్, సత్యసాయి జిల్లా ఎస్పీ మాధవరెడ్డి, చిత్తూరు జిల్లా ఎస్పీ మణికంత చందోలు అనంతపురం జిల్లా ఎస్పీ గౌతమి శాలి హాజరయ్యారు.

## చంద్రబాబు పాలనాదక్ష్యతున్న వ్యక్తి : సురేంద్ర నాయుడు



**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్ న్యూస్:** రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పాలనాదక్ష్యతున్న వ్యక్తిగా మరో మారు నిరూపించుకున్నారని టిడిపి తిరుపతి పార్లమెంటు అధికార ప్రతినిధి ఊట్ల సురేంద్ర నాయుడు అన్నారు. చంద్రబాబు నెల రోజుల పాలనపై శనివారం తిరుపతి ప్రెస్ క్లబ్ లో విలేకరుల సమావేశంలో కార్పొరేటర్ ఆర్సి మునికృష్ణ తో కలిసి మాట్లాడారు. మాజీ సీఎం జగన్ ప్రజా వేదిక కూల్చివేతతో పాలన ప్రారంభించి చివరికి ప్రజలు చీదరించుకొని ప్రతిపక్ష హోదా కూడా లేకుండా తీర్పు ఇచ్చారన్నారు. ఇంకను జగన్ ప్రజా తీర్పును ఒప్పుకోకుండా విమర్శలు చేయడం ఆయన విజ్ఞతకు నిదర్శనం అన్నారు. విజన్ ఉన్న నాయకుడిగా సీఎం నారా చంద్రబాబు నాయుడు రాష్ట్రంలో పాలన ప్రారంభించి 30 రోజులు లోపే ప్రజలకు అవసరమైన అన్ని పనులను ప్రణాళికాబద్ధంగా చేస్తున్నారన్నారు. గత ప్రభుత్వ హాయంలో ఇంటి నిర్మాణం చేసుకోవాలంటే ఇసుక ధరతో భయపడాల్సి వచ్చేదని, రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే ఇచ్చిన మాట ప్రకారం ఇసుకను ఉచితంగా అందించడం పట్ల రాష్ట్ర ప్రజానీకం సంతోషం వ్యక్తం చేస్తుందన్నారు. గత ప్రభుత్వ హాయంలో తిరుమల కొండను వ్యాపార కేంద్రంగా మార్చి శ్రీవారి సేవ టికెట్లను అమ్ముకుని సొమ్ములు వెనకేసుకున్నారని, మాజీ ఈవో ధర్మారెడ్డి, మాజీ చైర్మన్లు వైవి సుబ్బారెడ్డి, భూమన కరుణాకర్ రెడ్డిలపై విమర్శల జల్లు కురిపించారు. ఇక రాష్ట్రంలో ప్రజలు సుభిక్షంగా ఉంటారని, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రాజధానిగా అమరావతి చక్కటి రూపాన్ని చంద్రబాబు నాయకత్వంలో దిద్దుకోబోతోందని సంతోషం వ్యక్తం చేశారు. ఈ సమావేశంలో టిడిపి నాయకులు కోనంగ శ్రీరాములు, నాగ ప్రతాప్, ధనంజయ, ఉదయ్, చంద్ర పాల్గొన్నారు.

## అపోలో ఆసుపత్రిలో రోబోటిక్ థొరాసిక్ సర్జరీ



**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్ న్యూస్:** అపోలో ఆసుపత్రిలో ఆధ్యాధునిక రోబోటిక్ థొరాసిక్ సర్జరీ సేవలు అందుబాటులోకి తీసుకొచ్చినట్లు చెన్నై అపోలో హాస్పిటల్ రోబోటిక్ థొరాసిక్ సర్జరీ విభాగం సీనియర్ కన్సల్టెంట్ డాక్టర్ అజయ్ నరసింహన్ తెలిపారు. శనివారం స్థానిక లక్ష్మీపురం సర్కిల్లోని అపోలో ఆసుపత్రిలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. రోబోటిక్ థొరాసిక్ సర్జరీ భారతదేశంలో ఆరోగ్య సంరక్షణ రంగంలో ఒక గొప్ప పురోగతిని సూచించడమే కాక సాంకేతికత అభివృద్ధి చెందుతున్న తరుణంలో మరింత ముఖ్యపాత్ర పోషిస్తుందన్నారు. అందులో భాగంగానే మారుతున్న టెక్నాలజీని దృష్టిలో ఉంచుకొని అపోలో హాస్పిటల్ మరో అడుగు ముందుకు వేయడం జరిగిందన్నారు. రోబోటిక్ సర్జరీ ద్వారా కచ్చితతత్వం,కనిష్ట ఇన్వాసివ్‌నెస్,మెరుగైన ఫలితాలు అందిస్తాయన్నారు. థొరాసిక్ సర్జరీలు అవసరమయ్యే రోగులకు ఎటువంటి ఇబ్బంది లేకుండా పూర్తి సురక్షితమైన వైద్యం అందించగలమన్నారు. ఈ రోబోటిక్ థొరాసిక్ సర్జరీ అనేది ఊపిరితిత్తులు,అన్నవాహిక, మెడియాస్టినమ్, ఇతర నిర్మాణాలకు సంబంధించిన ఛాతీ,థొరాసిక్ కేవిటీలో ప్రక్రియలను నిర్వహించడానికి ఉపయోగించే అతి తక్కువ హానికర శస్త్రచికిత్సా విధానం. ఈ సర్జికల్ టెక్నిక్ రోబోటిక్ టెక్నాలజీ యొక్క ఖచ్చితత్వాన్ని,శిక్షణ పొందిన సర్జన్ నైపుణ్యాలను మిళితం చేసి వివిధ థొరాసిక్ పరిస్థితులను పరిష్కరించడమే కాక తక్కువ హానికర,అత్యంత ఖచ్చితమైన పద్ధతిని అందిస్తుందని తెలిపారు. అంతేకాక ఊపిరితిత్తుల క్యాన్సర్,ఇతర ఊపిరితిత్తుల పరిస్థితులకు చికిత్స చేయడానికి ఈ విధానాలు ఎంతో కీలకమైనవని తెలిపారు.

**CHANGE OF NAME**
CHENCHAIAH NAIDU AMMU (Old Name) R/o, 1-13, Bandarlapalli, Pullaiahgaripalle, Chandragiri, Tirupati DT AP. Have Changed My Name as VUPPALAPATI AMMULU (New Name), S/O SUDHAKAR NAIDU

## ప్రత్యేక అలంకరణలో శ్రీ లక్ష్మీనరసింహస్వామి


ప్రత్యేక అలంకరణలో శ్రీ లక్ష్మీనరసింహస్వామి

**వెదురుకుప్పం, మేజర్‌న్యూస్:** మండలం లోని చవట గుంట గ్రామంలో వెలసిన శ్రీ లక్ష్మి నరసింహ స్వామిని ప్రత్యేకంగా అలంకరించారు. శనివారం అభిషేక పూజలు చేశారు. భక్తులు స్వామివారిని దర్శించుకుని తీర్థప్రసాదాలు అందుకున్నారు. భజన బృందం భక్తి గీతాలతో భక్తులను అలరింపజేశారు. ఆలయ ధర్మకర్త మిట్టపల్లి సుబ్రహ్మణ్యం రెడ్డి ఏర్పాట్లను పర్యవేక్షించారు.

## బిజెపి మండల ఉపాధ్యక్షులుగా పార్థివ శెట్టి



**కార్వేటి నగరం, మేజర్ న్యూస్:** బిజెపి కార్వేటినగరం మండల ఉపాధ్యక్షులుగా పార్థివ శెట్టి నియమితులైనటూ బిజెపి రాష్ట్ర కిసాన్ మోర్చా మార్కెట్ యార్డ్ కో కన్వీనర్ నడింపల్లి యువరాజు తెలిపారు. శుక్రవారం మధ్యాహ్నం కొల్లాగుంట గ్రామం నందు బిజెపి సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో కొల్లగుంటకు చెందిన పార్థీవ శెట్టి మండల ఉపాధ్యక్షులుగా నియమించడం అయినది. ఈ కార్యక్రమంలో అసెంబ్లీ ఇంచార్జ్ రాజేంద్ర, మండల అధ్యక్షులు రామిశెట్టి రాజశేఖర్ నూతనంగా నియమితులైన పార్థేవ శెట్టిని సాధనంగా పార్టీలోకి ఆహ్వానిస్తూ, అభినందనలు తెలియజేసు కుంటున్నాము. ఈ కార్యక్రమనకు పార్టీ పెద్దలు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## బసవరాజుకండ్రిగలో పారిశుద్ధ్యం చర్యలు



**పెద్దపంజాణి, మేజర్‌న్యూస్:** మండలంలోని కోగిలేరు గ్రామపంచాయితీ బసవరాజు కండ్రిగ గ్రామంలో సర్పంచ్ రమేష్ బాబు ఆధ్వర్యంలో పారిశుద్ధ చర్యలు ముమ్మరంగా చేపట్టారు. వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో గ్రామ పంచాయతీ పరిధిలోని కోగిలేరు, బసవరాజు కండ్రిగ, పొట్టగానిపల్లి, చీకలదిన్నేపల్లిలో మురుగునీటి కాలువలు శుభ్రం చేయించారు. దోమలు వ్యాప్తి చెందకుండా మురుగునీటి కాలువలు, పేడదిబ్బలు, రోడ్లతో పాటు ఇండ్ల వద్ద మలాథిన్ మందును పిచికారీ చేయించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ దోమల వలన డెంగ్యూ, టైఫాయిడ్, మలేరియా, చికెన్ గున్యా వంటి జ్వరాలు వచ్చే అవకాశాలు ఉన్నాయని ప్రజలు ఇంటి పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవడంతో పాటు వ్యక్తిగత శుభ్రత పాటించాలన్నారు. ఇంటి ఆవరణలో వర్షపు నీరు నిల్వ లేకుండా చూసుకోవాలని, వారంలో ఒక రోజు శుక్రవారం డ్రై డే పాటించాలన్నారు. రాయలపేట ప్రభుత్వ ఆరోగ్య కేంద్రం ఎంపిహెచ్ఓ శ్రీను, ఆశా వర్కర్ లలిత, అంగన్వాడీ కార్యకర్త సునీత గ్రామంలో ఇంటింటికి తిరిగి జ్వరాలున్న వారిని గుర్తించి, రక్తనమూనాలను సేకరించి, మందులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ మురళీకృష్ణ పాల్గొన్నారు.

## పూర్వ విద్యార్థుల అపూర్వ కలయిక



**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్ న్యూస్:** పులిచెర్ల మండలం ఎల్లంకివారిపల్లి ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో 1990–91లో పదోతరగతి చదివిన పూర్వ విద్యార్థులు తమ కుటుంబ సభ్యులతో కలిసి శనివారం తలకోనలో అపూర్వ సమ్మేళనాన్ని నిర్వహించారు. పూర్వ విద్యార్థులు ఒకరినొకరు ఆప్యాయంగా పలకరించుకున్నారు. పాత జ్ఞాపకాలను నెమరు వేసుకున్నారు. ఈసందర్భంగా వేర్వేరు వృత్తుల్లో వివిధ ప్రాంతాల్లో స్థిరపడిన పూర్వ విద్యార్థులు తమకు పాఠాలు నేర్పిన గురువుల గొప్పతనాన్ని జ్ఞాపకం చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో జనార్ధన్, తిరుమల బాబు, మధు సూదన్, శేఖర్, నరేంద్ర, రాజేంద్ర, లక్ష్మీపతి, వాణి, యోగరంజని, లత, ఝాన్సీ, కుసుమ, రమాదేవి, శ్రీదేవి, కల్పన, శోభావాణి, అనిత పాల్గొన్నారు.

## మానవ మృగాలను కఠినంగా శిక్షించండి



**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్:** చిన్నారులపై లైంగిక దాడులను అరికట్టేందుకు అందరూ కలిసి కట్టుగా పోరాటం చేయాలని అంబేద్కర్ బహుజన సంఘం రాష్ట్ర అధ్యక్షులు అంబేద్కర్ స్టార్ కృష్ణ పిలుపునిచ్చారు. గత ఆదివారం ఏర్పేడు మండలానికి చెందిన బలరామయ్య గౌడ్ (61) ఆరేళ్ల చిన్నారిపై లైంగిక దాడికి పాల్పడడం హేయమైన చర్య అని , ఇలాంటి నీచమైన చర్యలను పోలీసులతో పాటు మానవత్వం వున్న ప్రతిఒక్కరూ ఖండించి , నిందితులకు శిక్ష పడే వరకు పోరాడాలని స్టార్ కృష్ణ అన్నారు. ఇలాంటి ఘోరమైన దురాగతాలు భవిష్యత్ లో జరగకుండా రేణిగుంట డి.ఎస్.పితో మాట్లాడి గ్రామాల వారీగా కమిటీలు వేసే ప్రక్రియకు శ్రీకారం చుట్టు తామని స్టార్ కృష్ణ తెలిపారు. ఇలాంటి నేరాలకు పాల్పడే వారిని కఠినంగా శిక్షించాలని ప్రభుత్వానికి ఆయన విజ్ఞప్తి చేసారు.

# కిడ్నీ బాధితులకు డాలర్స్ సంస్థ చేయూత

- బాధితులకు ఉచితంగా మందులు పంపిణీ

**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** కిడ్నీ వ్యాధితో బాధపడుతున్న బాధితులకు డాలర్స్ సంస్థ చేయూతనిస్తూ అండగా నిలుస్తుందని ఆ సంస్థ చైర్మన్ సి దివాకర్ రెడ్డి స్పష్టం చేశారు. శనివారం ప్రకాశం రోడ్డులోని డాలర్స్ గ్రూపు కార్యాలయంలో కిడ్నీ బాధితులకు



ఉచితంగా మందులు పంపిణీ చేసి మనోధైర్యాన్ని నింపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వ్యాపారం పూర్తి అయినా సేవ తన ప్రవృత్తి అని, సంస్థ ద్వారా మానవతా దృక్పథంతో సేవా కార్యక్రమాలు చేపడుతూ సమాజానికి తమ వంతు సహకారం అందిస్తున్నామన్నారు. ఇందులో భాగంగానే సంస్థ ద్వారా కిడ్నీ బాధితులకు అవసరమైన ఇంజక్షన్లు, మందులు అందిస్తున్నామన్నారు. అంతేకాక బాధితులకు మరింత మెరుగైన చికిత్స అందించడంలో స్విమ్స్ లో అదనపు వార్డులు ఏర్పాటు విషయమై త్వరలో టిటిడి ఈవోని కలిసి చర్చిస్తామన్నారు. పేద కుటుంబాలు, కిడ్నీ బాధితుల కుటుంబాల పిల్లల విద్య కోసం తమ వంతు సాయం చేస్తామని హామీ ఇచ్చారు. అనంతరం శ్రీవెంకటేశ్వర కిడ్నీ బాధితుల సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు కె.వెంకట్రామయ్య మాట్లాడుతూ పేద కిడ్నీ బాధితులను ఆదుకోవడంలో దాతల సాయం మరవలేనిదని కొనియాడారు. ఈ కార్యక్రమంలో అక్కినపల్లి లక్ష్మయ్య, శ్రీకాంత్ ఎర్రజోడు, మహేష్, విజయ్, కిడ్నీ బాధితులు పాల్గొన్నారు.

### ప్రభుత్వ నిబంధనలు ఉల్లంఘిస్తున్న

# ప్రైవేట్ కార్పొరేట్ విద్యాసంస్థలుపై చర్యలు తీసుకోవాలి

## - ఏఐఎస్ఎఫ్ డిమాండ్

**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్:** శ్రీకాళహస్తిలో నడుస్తున్నటువంటి విద్యాసంస్థల అఖిల భారత విద్యార్థి సమాఖ్య ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో శ్రీకాళహస్తిలో ప్రైవేట్ కార్పొరేట్ విద్యాసంస్థలు సెలవు ఇప్పించడం జరిగింది. ఈ సందర్భంగా ఏఐఎస్ఎఫ్ నియోజకవర్గ కార్యదర్శి కోగిలి, ముని చందు మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా విద్యాసంస్థలు ప్రభుత్వ నిబంధనలను యదేచ్ఛగా తిక్రమిస్తూ ప్రైవేట్ కార్పొరేట్ పాఠశాలలు. కళాశాలలు సెలవు దినాలలో కూడా విద్యాసంస్థలను నడిపిస్తూ విద్యార్థులను ఒత్తిడికి గురిచేస్తూ వారి ప్రాణాలు తీసే వరకు తీసుకెళ్తున్నారు. ప్రతి ఒక్క ప్రైవేట్ కార్పొరేట్ కళాశాలలో చదువుతున్నటువంటి విద్యార్థికి ఫీజు ఒకే విధంగా కట్టించుకుని ఒకే టీచర్ పాఠం చెబుతూ ఎందుకు పరీక్షల్లో ఫెయిల్ అవుతున్నారు సమాధానం చెప్పి తీరాలి. అందరి తల్లిదండ్రుల దగ్గర ఫీజులు వసూలు చేస్తూ విద్యార్థి యొక్క ప్రతిభని బట్టి పాస్ అవడం ఫెయిల్ అవడం జరుగుతుంది అంటున్నారు మరి ఆ ప్రతిభ ఆధారంగానే ఫీజులు ఒక్కొక్కరు దగ్గర ఒక్కొక్క లాగా కట్టించుకునే దమ్ము మీకుందా మరి ఎందుకు మీ పాఠశాలలో చేరాలి ప్రభుత్వం ఎందుకు



నిరసన తెలియజేస్తున్న విద్యార్థి సంఘాలు

చేరకూడదు. సమాధానం ఇచ్చి తీరాలి ప్రతి ఒక్కరిని ఉత్తీర్ణులను చేసే ప్రతి ఒక తల్లిదండ్రులకు న్యాయం చేయాలి అదేవిధంగా సెలవు దినాలలో విద్యార్థులకు మానసిక స్వేచ్ఛని లేకుండా చేస్తున్నటువంటి విద్యా సంస్థల పైన విద్యాశాఖ అధికారులు వెంటనే చర్యలు తీసుకోవాలని అన్నారు స్వతంత్రం వచ్చి ఎన్ని సంవత్సరాలు అయినప్పటికీ విద్యార్థికి మాత్రం ఎటువంటి స్వేచ్ఛ లేకుండా చేస్తున్నటువంటి విద్యాసంస్థల గుర్తింపును రద్దు చేయాలని చెప్పి అన్నారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ శ్రీకాళహస్తి పట్టణ అధ్యక్షులు అభి, శివ, సతీష్,నవీన్ తదితరులు పాల్గొన్నారు.

# ఉచిత కంటి వైద్య శిబిరంలో 21 మంది శస్త్ర చికిత్సకు ఎంపిక

**కుప్పం, మేజర్‌న్యూస్:** కుప్పం లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఉచిత కంటి వైద్య శిబిరాన్ని స్థానిక పిఈఎస్ ఆసుపత్రి వారి సౌజన్యంతో ఏర్పాటు చేశారు. ఈ వైద్య శిబిరంలో దీర్ఘకాలిక కంటి సమస్యలు ఉన్నటువంటి వృద్ధులు, మధ్యవయస్కులు వందమంది పాల్గొన్నారు. ప్రతి నెల రెండవ శనివారం నాడు లయన్స్ క్లబ్ ద్వారా ఉచిత కంటి వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేస్తున్నట్లు లైన్స్ క్లబ్ అడ్వైసర్ డా. ఎ. మహేష్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కంటి సమస్యలతో బాధపడుతున్న వారు తమ నిర్వహిస్తున్న కంటి వైద్య శిబిరంలో పాల్గొని ఉచిత వైద్యాన్ని అందుకుంటున్నారని, ఈ వైద్య శిబిరంలో పాల్గొన్న వారికి పరీక్షలు నిర్వహించి ఎవరైనా కంటి శస్త్ర చికిత్సకు అర్హులవుతారు వారిని పిఇఎస్ ఆసుపత్రి వారు వారికి మెరుగైన వైద్య సేవలను అందించి వారి దీర్ఘకాలిక కంటి సమస్యలకు పరిష్కారం చెబుతున్నారని ఇంతటి మంచి కార్యక్రమానికి వారి వంతు సహాయాన్ని అందించడం తమకెంతో ఆనందంగా ఉందని వారికి లయన్స్ క్లబ్ తరపున ధన్యవాదాలు తెలిపారు. వైద్య శిబిరంలో పాల్గొన్న వందమందిలో 21 మంది శస్త్ర చికిత్సకు వైద్యులు సిఫార్సు చేసినట్లు ఆయన తెలిపారు. వైద్య సేవలో పాల్గొన్న వారికిరవీంద్రనాథ్, పి ఎం ఆర్ వారి కుటుంబ సభ్యులు భోజన ఏర్పాట్లను చేశారు. ఈ





కార్యక్రమంలో లయన్స్ క్లబ్ సభ్యులు పీజీ సెల్వం, సోమ శేఖర్, సెంథిల్ కుమార్ , చరణ్, ఆజాద్, శివశంకర్, నితిన్ కుమార్, డా కృష్ణమూర్తి, శివ ప్రసాద్, పి ఈ ఎస్ ఆసుపత్రి సిబ్బంది పాల్గొన్నారు.

## విద్యార్థులు ఏకాగ్రతతో చదవాలి

**కుప్పం, మేజర్ న్యూస్:** కళ్యాణ్ ఫౌండేషన్ సొసైటీ ఆధ్వర్యంలో కుప్పం మండలంలోని పరమసముద్రం వద్ద గల కేజీబీవీలో ప్రతిభా పరీక్ష నిర్వహించారు. ఈ కార్యక్రమంకు ముఖ్య అతిథిగా సంస్థ అధ్యక్షుడు డా.ఎం. పవన్ కళ్యాణ్ పాల్గొన్నారు. ఈ పరీక్షను 8,9,10, ఇంటర్మీడియట్ విద్యార్థులకు నిర్వహించారు. ఈ సందర్భంగా డా.ఎం.పవన్ కళ్యాణ్ మాట్లాడుతూ విద్యార్థులు క్రమశిక్షణతో కూడిన విద్యను అలవర్చుకోవాలి అని అన్నారు. అదేవిధంగా ఏకాగ్రతతో చదవాలి అని అన్నారు. ఈ సందర్భంగా పరీక్షలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన 25 మంది విద్యార్థులకు అట్టలు, నోట్ బుక్స్, పెన్స్ అందించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, పిఈటి సబిత, విద్యార్థులు పాల్గొన్నారు.



# చంద్రగిరి కోట పరిసరాల్లో తవ్వకాలు

**- పురాతన కట్టడాల రాళ్లు లభ్యం - జెసిబి పనులు నిలిపివేసిన ఆర్కియాలజీ అధికారులు**



చారిత్రాత్మక చంద్రగిరి కోటలో రోజురోజుకు జెసిబి తవ్వకాలు ఎక్కువైపోయాయి. కోట ప్రహరీ ఆవరణంలో రైతుల భూములు ఉండడంతో రైతులు సెలవు దినాలలో, ఎప్పుడు పడితే అప్పుడు జెసిపిలు పెట్టి తవ్వకాలు జరపడం ఆనవాయితీగా మారిపోయింది. చంద్రగిరి కోట సమీపంలో రియల్ ఎస్టేట్ చేసిన పట్టించుకునే నాధులు కరువయ్యాడు. 500 సంవత్సరాల పైన చరిత్ర కలిగిన చంద్రగిరి కోట ఇప్పటికీ చెక్కు చెదరకుండా ఉందంటే అప్పటి కట్టడాలు నేడు ఇంజనీర్లు కూడా సాధ్యం కావడం లేదు. అలాంటి కట్టడాలు నేడు కొంతమంది స్వార్థపరులు వల్ల ఎప్పటికప్పుడు కూలిపోతున్నాయి. చారిత్రాత్మక ప్రహరీ గోడ ఇక్కడ చైనా వాల్ తలపిస్తుంది. ప్రహరీ గోడ నుంచి 100 మీటర్ల లోపు ఎలాంటి తవ్వకాలు జరగకూడదని నిబంధనలో ఉన్న అధికారుల స్వార్ధం వల్ల ఇవి అమలు కావడం లేదు. కోట ప్రహరీ గోడ నుంచి 100 అడుగులు తవ్వకాలు జరపకూడదని నిబంధనలో ఉన్న, ప్రహరీ లోపల జెసిబి తో తవ్వకాలు జరుపుతుంటే అధికారులు నిమ్మకు నీలెత్తినట్లు వ్యవహరిస్తున్నారు. ప్రహరీ బయట దేవుడు ఎరుగు కానీ, ప్రహరీ గోడ లోపల తవ్వకాలు జరుపుతున్న అధికారులు పట్టించుకోవడం లేదు. శనివారం చంద్రగిరి పట్టణానికి చెందిన ఓ రైతు తమ పొలంలో మామిడి చెట్లు నాటుకునేందుకు జెసిబి తో చదును చేసేందుకు ప్రయత్నించాడు. జెసిబి తవ్వకాలు జరుపుతుంటే పురాతనమైన రాళ్లు బయటపడ్డాయి. ఈ



రాళ్లు చంద్రగిరి కోట ఏర్పడినప్పుడు ప్రహరీకి వాడిన రాళ్ళుగా అధికారులు గుర్తించారు. ఈ రాళ్లు చంద్రగిరి కోట నిర్మాణానికి, ప్రహరీ గోడ నిర్మాణానికి వాడినవిగా ఉన్నాయని స్థానికులు తెలియజేశారు. విషయం తెలుసుకున్న ఆర్కాలజీ అధికారులు సంఘటన స్థలాన్ని చేరుకొని జెసిబి తవ్వకాలు నిలిపివేశారు. ఇక్కడ ఎలాంటి తవ్వకాలు తవ్వకూడదని హుకుం జారీ చేశారు. దీంతో రైతు జెసిబి ని పంపి వేసి, కూలీలతో పనులు సాగించారు. బయటపడ్డ పురాతన రాళ్లపై మరళ జెసిబితో మట్టి పోయించి కప్పివేశారు.

**నిబంధనలకు పాతరా...**

చంద్రగిరి కోట ఆవరణంలో, ప్రహరీ గోడ అవతల 100 మీటర్ల వరకు ఎలాంటి అక్రమ కట్టడాలు, ఎలాంటి తవ్వకాలు జరపకూడదని ఆదేశాలు ఉన్న ఎవరూ పట్టించుకోవడం లేదు. ఎప్పటికప్పుడు ఎక్కడో ఒకచోట చంద్రగిరి కోటలో జేసీబీ తవ్వకాలు జరుగుతూనే ఉన్నాయి. ఎవరైనా గడ్డపారలు, పారులు తీసుకెళ్లి తవ్వకాలు జరిగితే వారిని అరెస్ట్ చేసే అధికారులు, జెసిపి తవ్వకాలను మాత్రం అడ్డుకోలేకపోతున్నారు. సాక్షాత్తు కోట సీఏ ప్రవీణ్ కుమార్ కు కోట ఆవరణంలో జెసిబి



తవ్వకాలు జరుగుతున్నాయని స్థానికులు సమాచారం ఇచ్చిన పట్టించుకోవడంలేదని స్థానికులు ఆరోపిస్తున్నారు. పొలాలు చదును చేసుకుంటున్నామని నెపంతో గుప్త నిధులు కోసం రాత్రిపూట పూజలు చేసి తెల్లారితే త్వవకాలు ప్రారంభిస్తున్నారని పలువురు విమర్శిస్తున్నారు. కోట అధికారులు సైతం వీటిపై స్పందించకపోవడం విచారకరం. చిన్నపాటి ఉద్యోగులు తెలియచేసిన ఉన్నతాధికారులు పట్టించుకోవడంలేదని విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. సెంట్రల్ గవర్నమెంట్ ఉద్యోగులు కాబట్టి ఎవరు అడగడం లేదనే తెగింపు అధికారులలో కనబడుతుంది. అధికారులకు కొంత నగదు ముట్ట చెపితే అనుమతులు కూడా ఇస్తున్నారని చంద్రగిరి పట్టణ ప్రజలు బహిరంగంగా తెలుపుతున్నారు. ఇకనైనా ఉన్నతాధికారులు స్పందించి చంద్రగిరి కోట ఆవరణంలో, ప్రహరీ బయట ఎలాంటి తవ్వకాలు జరపకుండా పటిష్ట చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉందని పలువురు కోరుతున్నారు.

**- చంద్రగిరి, మేజర్ న్యూస్**

# డిసిసిబి బ్యాంకు అవినీతి అక్రమాలపై సమగ్ర విచారణ జరిపించాలి

## - టిడిపి రాష్ట్ర అధికార ప్రతినిధి సప్తగిరి ప్రసాద్

**చిత్తూరు అర్బన్, మేజర్‌న్యూస్:** చిత్తూరు జిల్లా కేంద్రంలోని డిసిసిబి బ్యాంకులో జరిగిన అవినీతి అక్రమాలు ఉద్యోగ నియామకాల పై సమగ్ర విచారణ జరిపించాలని టిడిపి రాష్ట్ర అధికార ప్రతినిధి సప్తగిరి ప్రసాద్, టిడిపి జిల్లా కార్యాలయ కార్యదర్శి మోహన్ రాజ్ శనివారం కలెక్టరేట్ నందు జాయింట్ కలెక్టర్ శ్రీనివాసులుకు వినతి పత్రాన్ని సమర్పించారు. అనంతరం వారు మీడియాతో మాట్లాడుతూ చిత్తూరు జిల్లా లోని డిసి సిబి బ్యాంకులో గత వైకాపా ప్రభుత్వం అధికారంలో ఉన్న సమ యంలో యంత్రాంగం పూర్తిస్థాయిలో గాడి తప్పిందని పాలన సింగల్ విండోల్లో దోపిడీ పై విచారణ జరిపించి ప్రజాదానాన్ని కాపాడాలని, డిసిసిబి బ్యాంకులో పెద్ద ఎత్తున అవినీతి అక్రమాలు జరిగినట్టు పత్రికల్లో పలు శీర్షికన వార్తలు వచ్చాయని, ప్రధానంగా రుణాలు మంజూరులో పెద్ద ఎత్తున అవకతవకలు జరిగాయని, అనర్హులకు, వైసీపీ కార్యకర్తలకు రుణాలు మంజూరు చేసి ప్రజాధనాన్ని దుర్వి నియోగం చేసినట్లు పలు కథనాలు వార్తాపత్రికలలో ప్రచురితమయ్యా యని, జెఎల్‌జి రుణాలు లలో సహితం పెద్ద ఎత్తున దుర్వినియోగం జరిగాయని, కోట్ల రూపాయల రుణాలు రైతులకు మంజూరు చేయవ లసి ఉండగా కోట్ల రూపాయల రుణాల్ని వైసిపి నాయకులు పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి యొక్క ప్రోత్సాహంతో పంచు కోవడం జరిగింద న్నారు. ఇందులో బ్యాంకు ఉద్యోగస్తులు కూడా పాత్రధారులై ఉన్నార న్నారు. నిజా నిజాలు అన్ని బయటకు రావాలంటే జి ఎం స్థాయి అధికారి చేత విచారణ జరిపించి దోషులను కఠినంగా శిక్షించి బ్యాంకు నిధులను రికవరీ చేయాలని తెలుగుదేశం పార్టీ తరపన డిమాండ్ చేస్తున్నామన్నారు. చేస్తున్నము. ఈ కార్యక్రమంలో టిడిపి కార్యాలయ కార్యాలయ మేనేజర్ యుగంధర్ పాల్గొన్నారు.



జాయింట్ కలెక్టర్‌కు వినతిపత్రాన్ని సమర్పిస్తున్న టీడీపీ నాయకులు

# సీఎం బాబుకి రుణపడి ఉంటా : దేవారెడ్డి

- **15వ ఆర్థిక సంఘం నిధులు విడుదల చేసిన ప్రభుత్వం**
- **నిధులు విడుదలతో హర్షం వ్యక్తం చేసిన దేవారెడ్డి**
- **ఇచ్చిన హామీని నిలబెట్టుకున్న సీఎం బాబు**
- **మిగతా నిధుల బకాయిలు కూడా విడుదల చేయాలని వినతి**
- **రాష్ట్ర సర్పంచ్‌ల సంఘం కార్యనిర్వాహక కార్యదర్శి దేవారెడ్డి నాగేంద్ర ప్రసాద్ రెడ్డి**



**పెళ్లకూరు, మేజర్‌న్యూస్:** ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకి ఎల్లప్పుడూ రుణపడి ఉంటానని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సర్పంచుల సంఘం కార్యనిర్వాహక కార్యదర్శి దేవారెడ్డి నాగేంద్ర ప్రసాద్‌రెడ్డి తెలిపారు. మండలంలోని బంగారమ్మపేట గ్రామపంచా యతీలో వారి నివాసంలో విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ...అమరావతిలోని రాష్ట్ర సచివాల యంలో ఆర్థిక శాఖ మంత్రి పయ్యావుల కేశవ్ గురువారం అమరావతి లోని రాష్ట్ర సచివాలయం నందు ఆర్థిక శాఖ మంత్రిగా బాధ్యతలు స్వీకరించిన వెంటనే ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు గతంలో రాష్ట్ర పంచాయతీరాజ్ ఛాంబర్, సర్పంచుల సంఘం ఆధ్వర్యంలో డాక్టర్ బాబు రాజేంద్ర ప్రసాద్ నాయకత్వంలో చేసినటువంటి ఉద్యమాలు ఫలితంగా ఇచ్చిన హామీ మేరకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆదేశానుసారం, రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ మంత్రి పవన్ కళ్యాణ్ అభ్యర్ధన మేరకు గ్రామపంచాయతీలకు 15వ ఆర్థిక సంఘం నిధులు 250 కోట్ల రూపాయల నిధులు విడుదల చేస్తూ తొలి సంతకం చేసారని వారు తెలిపారు. రాష్ట్రంలోని 12918 గ్రామాల సర్పంచులు, ఎంపీటీసీలు, జడ్పిటిసిలు, మూడున్నర కోట్ల గ్రామీణ ప్రజల అందరి తరపున ఆంధ్రప్రదేశ్ పంచాయతీరాజ్ ఛాంబర్, సర్పంచ్ల సంఘాలు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకి పంచాయతీరాజ్ శాఖ పవన్ కళ్యాణ్‌కి, ఆర్థిక శాఖా మంత్రి పయ్యావుల కేశవ్‌కి అభినందనలు, కృతజ్ఞతలు తెలియచేసారు. గత ఐదు సంవత్సరాలుగా వివిధ పద్దుల కింద గత ప్రభుత్వం బకాయి పడిన మిగతా నిధులు కూడా త్వరతగిన విడుదల చేయాలని కూటమి ప్రభుత్వాన్ని కోరారు.



పక్కభవంతులు మీద నుండి మంటలు ఆర్పేందుకు శ్రమపడుతున్న ఫైర్ ఫైటర్స్



# గూడురులో అగ్ని ప్రమాదం

**- తకుమ్మరవీధి సూర్యా ఫ్యాన్సీలో భారీ ఆస్తి నష్టం : అగ్నిమాపక శాఖ అలక్ష్యం**

**గూడూరు, మేజర్‌న్యూస్:** పట్టణంలోని కుమ్మరి వీధి సూర్య ఫ్యాన్సీలో షార్ట్ సర్క్యూట్ కారణంగా జరిగిన ప్రమాదంలో పెద్ద ఆస్తి నష్టం సంభవించింది. శనివారం తెల్లవారు జామున అగ్ని ప్రమాదం చోటుచేసుకుంది, ఈ అగ్ని ప్రమాదానికి షార్ట్ సర్క్యూట్ కారణంగా భావిస్తున్నారు, అగ్నిమాపక సిబ్బంది మంటలు ఆర్పేందుకు తీవ్రంగా ప్రయత్నించారు, గ్రౌండ్ ఫ్లోర్ లో ఉన్న ఫ్యాన్సి షాపులో మొదలైన అగ్నికీలలు మూడో అంతస్తు వరకు వ్యాపించి పొగలు వస్తుండటం తో చుట్టుపక్కల ప్రజలు భయాందోళన గురయ్యారు, కుమ్మర వీధిలో అనేక నివాస,వ్యాపార సముదాయాలు అక్రమంగా నిర్మించి వ్యాపారాలు చేస్తున్నారు అగ్ని ప్రమాదం లాంటి సంఘటన సంభవించినప్పుడు తక్షణం స్పందించే అగ్నిమాపక సిబ్బంది,ఇతర ప్రభుత్వ యంత్రాంగం ఈ ప్రాంతాలకు వెళ్లి ప్రమాదాలను అదుపులోకి తీసుకువచ్చేందుకు తీవ్రంగా శ్రమించాల్సి వస్తుంది, కొన్ని సందర్భాల్లో అవకాశం కూడా లేకుండా ఉంది, ఏదైనా జరగరానిది జరిగితే ప్రాణాపాయం అధికంగా సంభవించే అవకాశం ఉన్నందున అక్రమ కట్టడాలు అలాగే అనుమతులు లేని వ్యాపారాలపై మున్సిపల్ అధికారులు ఇతర శాఖల అధికారులు దృష్టి పెట్టాల్సిన అవసరం ఉందని పట్టణ ప్రజలు కోరుతున్నారు. గతంలోనూ కుమ్మరవీధి పక్కనే ఓ నివాస సముదాయంలో ఇలాగే మంటలు చెల్లరేగడంతో భారీగా ఆస్తి నష్టం జరగడంతో పాటు చుట్టుపక్కల ప్రజలు కూడా భయాందోళన గురయ్యారు. సూర్య ఫ్యాన్సీలో సంభవించిన అగ్నిప్రమాద సమయంలో అగ్నిమాపక శాఖ అధికారుల నిర్లక్ష్యంపై సర్వత్రా విమర్శలు వ్యక్తం అవుతున్నాయి.

**అగ్నిప్రమాద స్థలాన్ని పరిశీలించిన ఎమ్మెల్యే:** కుమ్మరివీధి ప్రాంతంలో శనివారం ఉదయం సూర్యా ఫ్యాన్సీ దుకాణంలో అగ్ని ప్రమాదం జరిగిన ప్రదేశాన్ని స్థానిక ఎమ్మెల్యే పాశిం సునీల్ కుమార్ పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. సకాలంలో ఫైర్ సిబ్బంది స్పందించి ఉంటే ఇంత భారీనష్టం జరిగేది కాదన్నారు. ఫైర్ సిబ్బంది సమన్వయ లోపంతోనే ప్రమాద తీవ్రత పెరిగిందన్నారు. ఫ్యాన్సీ దుకాణ యజమాని వేణు గోపాల్ ను ఓదార్చారు. ప్రభుత్వం తరపున వీలైనంత మేరకు సహాయం అందిస్తామన్నారు. ప్రతి ఒక్క దకాణ యజమాని తమ వ్యాపారాలకు ప్రమాదభీమా చేయించుకోవాలన్నారు. అదే విధంగా కేబుల్ టీవీ యజమానులు కరెంటు స్థంభాలకు వేలాడుతున్న వైర్లను సరిచేసి ప్రమాదాలు నివారించాలన్నారు. పార్టీ అదిష్టానంతో మాట్లాడి గూడూరుకు మరో అగ్నిమాపక వాహనం ఏర్పాటు చేసేందుకు ప్రత్నిస్తామన్నారు.



# ఆదరించిన అందరినీ ఆదుకుంటాం : తిరుపతి ఎమ్మెల్యే ఆరణి

**చిత్తూరు అర్బన్, మేజర్‌న్యూస్:** నలభై ఏళ్లుగా ఆదరించిన ఉమ్మడి చిత్తూరు జిల్లా ప్రజలను గుండెల్లో పెట్టుకొని కాపాడుకుంటానని తిరుపతి ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు తెలిపారు. శనివారం చిత్తూరు లోని స్వగృహానికి విచ్చేసిన తిరుపతి ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులును ఉమ్మడి పార్టీల నేతలు, జెఎంసి అభిమానులు పెద్ద సంఖ్యలో కలిసి అభినందించారు. ప్రజల అభిమానంతోనే రాయలసీమ లోనే అత్యధికంగా 63 వేల ఓట్ల మెజారిటీతో ఎమ్మెల్యేగా గెలుపొందానని తిరుపతి ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు తెలిపారు.తిరుపతిలో ఇప్పటి వరకు చూడని అభివృద్ధిని పవన్ కళ్యాణ్, చంద్రబాబు నేతృత్వంలో చేసి చూపిస్తామన్నారు. ఆధ్యాత్మిక క్షేత్రం తిరుపతి గొప్పతనాన్ని చాటి చెప్పేలా అభివృద్ధి పనులు చేపడతామన్నారు. ప్రజారాజ్యం, తెలుగుదేశం, వైసిపి జిల్లా అధ్యక్షుడిగా 14 ఏళ్లు జిల్లా ప్రజలకు సేవ చేసే అదృష్టం కలిగిందన్నారు.



ఎమ్మెల్యే అరణి శ్రీనివాసులును కలసి శుభాకాంక్షలు తెలుపుతున్న చిత్తూరు నగర మేయర్ అముధ, మాజీ ఎమ్మెల్యే ఏస్ బాబు

# వైభవంగా జగన్నాథ రథయాత్ర



**గూడూరు రూరల్ మేజర్ న్యూస్:** పట్టణంలో జగన్నాథ రథయాత్ర వైభవంగా జరిగింది. ప్రతి ఏడాదిలాగే ఈ ఏడాది కూడా జగన్నాథ రథయాత్ర పురవీధుల్లో కొనసాగుతుండగా భక్తులు వేలాదిగా తరలివచ్చి జగన్నాథుని దర్శించి ధరించారు. ప్రధాని లాగేందుకు భక్తులు పోటీ పడ్డారు ఇస్కాన్ టెంపుల్ ఆధ్వర్యంలో మధ్యాహ్నం రెండు గంటలకు గూడూరు పట్టణంలోని సొసైటీ ప్రాంతంలో ఉన్న నారాయణమ్మ తల్లి దేవస్థానం వద్ద జగన్నాథ రథయాత్ర ప్రారంభమైంది. కృష్ణ కృష్ణ హరే కృష్ణ , హరే హరే కృష్ణ హరే అంటూ భక్తులు భక్తి తన్మయత్వంలో మునిగి రథాన్ని పురవీధుల్లో లాగారు. భక్తులు వారి వారి ఇళ్ళ ముందు రంగురంగుల హరివిల్లులతో తీర్చిదిద్ది రథయాత్రకు స్వాగతం పలికారు. ఇస్కాన్ టెంపుల్ ఆధ్వర్యంలో రథోత్సవం పొడవునా ప్రసాద పంపిణీ చేశారు.



# ఆర్టీసీ ఆవరణలో ఆటోలను నియంత్రించలేరా?

**- ఆటోల వల్ల భారీగా తగ్గుతున్న ఆర్టీసీ ఆదాయం ..అయినా పట్టించుకోని అధికారులు**

**నాయుడుపేట మేజర్ న్యూస్:** తిరుపతి జిల్లాలో ఏ బస్టాండ్ లో లేని విధముగా నాయుడుపేట బస్టాండ్ లోనే జరుగుతుంది. యదేచ్ఛగా బస్టాండ్ ఆవరణలోకి ఆటోలు ఇష్టారాజ్యంగా వచ్చి పాసింజర్ లను ఎక్కిచ్చుకుపోయే విచిత్రమైన సంఘటన ఒక్క నాయుడుపేట బస్టాండ్ లోనే జరుగుతుంది. నాయుడుపేట నుంచి విద్యానగర్ కోట వాకాడుకు వెళ్లే మార్గం మరియు కొత్తగుంట మల్లం కు వెళ్లే మార్గంలోని గ్రామాలకు వెళ్లే ప్రయాణికులను ఆటోలు ఆర్టీసీ ఆవని లోకి వచ్చి ఎక్కించుకు వెళుతుండడంతో ఆర్టీసీకి ఆదాయం భారీగా పడిపోతుంది. దీనికి సంబంధించి వాకాడు డిపో మేనేజర్ సంప్రదించగా ఆటోలు నియంత్రించే అధికారిని నియమించలేమని కరాకండిగా చెప్పేశారు. దీని పరిష్కరించే దిశగా ఉన్నత అధికారులు దృష్టి పెట్టాలని ఈ విషయంపై అనేక పర్యాయాలు పేపర్లోనూ మీడియాలోనూ వచ్చినప్పుడు మాత్రమే స్పందిస్తున్నారు లేక ఉన్నత అధికారులు పర్యవేక్షణకు వచ్చినపుడు మాత్రమే స్పందిస్తున్నారని ఈ ఆటో దోపిడిని ఇకనైనా నియంత్రించాలని ప్రయాణికులు కోరుకుంటున్నారు.

# వైసిపి రాజకీయ పునరావస కేంద్రంగా విద్యాలయాలు

**- మంత్రి నారా లోకేష్ కు టీఎన్ఎస్ఎఫ్ ఫిర్యాదు**



**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్ న్యూస్:** గత వైసిపి ప్రభుత్వ హయాంలో విశ్వవిద్యాలయాలను వైసిపి పునరావస కేంద్రాలుగా మార్చి విద్యార్థులను ఇబ్బందులకు గురిచేసి ఎస్వీ యూనివర్సిటీ ని భ్రష్టు పట్టించాలని తెలుగు యువత స్టేట్ ఆర్గనైజింగ్ సెక్రటరీ ఆర్కే నాయుడు మండిపడ్డారు. యూనివర్సిటీ ప్రతిష్టను దిగజార్చిన అధికారులపై చర్యలు తీసుకోవాలని, యూనివర్సిటీలోని సమస్యలను పరిష్కరించాలని విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ కు ఫిర్యాదు చేశారు. ఈ మేరకు శనివారం ఉండవల్లి లో మంత్రిని మర్యాదపూర్వకంగా కలిసి చాణిక్య నీతి పుస్తకాన్ని జ్ఞాపికగా అందజేశారు. ఈ సందర్భంగా ఆర్కే నాయుడు మాట్లాడుతూ శ్రీవెంకటేశ్వర విశ్వవిద్యాలయంలో అనేక సమస్యలను మంత్రికి వివరించారు. వైసిపి ప్రభుత్వ హయాంలో యూనివర్సిటీని అడ్డగా మార్చుకుని అధికారులు అడ్డగోలుగా వ్యవహరిస్తూ విద్యను అభివృద్ధి చేయాల్సింది పోయి రాజకీయ పునరావత కేంద్రంగా మార్చారన్నారు. తద్వారా వారికి అనుకూలమైన వారికి లబ్ది చేకూర్చుతూ విద్యార్థులను ఇబ్బందులకు గురి చేస్త రాజకీయ నాయకులకు తొత్తులుగా వ్యవహరించి విశ్వవిద్యాలయాల ప్రతిష్టను దిగజార్చారన్నారు. జరిగిన వైసిపి పాలనపై కఠిన చర్యలు తీసుకోవాలని, దాడి తప్పిన యూనివర్సిటీని మార్పు చేయాలని కోరారు. ఒక్క చుక్క సిరాతో మొదలైన సుపరి పాలన ద్వారా రాష్ట్రంలో ఫీజు రీయింబర్స్మెంట్ సమస్యలను విశ్వవిద్యాలయాలలో అధ్యాపకుల, వివిధ విభాగంలో భర్తీ, ప్రైవేట్ స్కూలు కళాశాల ఫీజులు నియంత్రణపై దృష్టి సారించాలనీ కోరారు. కూటమి ప్రభుత్వం విద్యార్థుల పక్షపాతిగా వ్యవహరించి విద్య సమస్యలను పరిష్కరించాలని కోరారు.



# జితేంద్ర కుటుంబాన్ని పరామర్శించిన ఎమ్మెల్యే

**గూడూరు రూరల్ మేజర్ న్యూస్:** గాంధీనగర్ ఇందిరమ్మ కాలనీ లో ఇటీవల ప్రమాదవశాత్తు ప్రాణాలు కోల్పోయిన రాయసం జితేం ద్ర కుమార్ కుమార్తె కుటుంబాన్ని పరామర్శించారు. ఈ కార్యక్రమంలో స్థానిక తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# శ్రీకాళహస్తిలో మొహరం ప్రారంభం

**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్:** పట్టణంలో పీర్ల పండగ ప్రారంభమైంది. దర్గా పీఠాధిపతి సయ్యద్ అహ్మద్ దర్గా నిర్వాహకులు సయ్యద్ బాబా ఫరీద్ వారి యొక్క ఆధ్వర్యంలో హజరత్ జూమ్లేషా పీర్ దర్గా వద్ద మొహర్రం సందర్భంగా హజరత్ ఇమామే ఖాసీం రజి అల్లాహ్ తాళ అన్హు యొక్క పీర్లు పెట్టె దించడం జరిగింది. ఐదవ రోజు అనగా శుక్రవారం స్వామి వారి యొక్క పీర్లు ప్రతిష్టించడం జరిగింది ఏడవ రోజు అనగా రేపు ఆదివారం సాయంత్రం ఏడు గంటలకు హజరత్ ఇమామ్ ఖాసిం యొక్క పీర్లు ఊరేగింపు జరుగుతుంది ఈనెల 19వ తేదీ శుక్రవారం సాయంత్రం ఐదు గంటల 30 నిమిషాలకు రొట్టెల పండుగ దర్గా వద్ద నిర్వహించడం జరుగుతుంది ఈ సేవా కార్యక్రమంలో శాసనసభ్యులు, బొజ్జల సుధీర్ రెడ్డి సతీమణి రిషిత రెడ్డికి ఆహ్వానించడం జరిగింది. దర్గా ఉరుసు కమిటీ ప్రెసిడెంట్ ఓరుగంటి నాగేశ్వరరావు. ఎంఎస్ జమురుద్. బాదుషా. షేక్ మహబూబ్. షరీఫ్, దర్గా మస్జీద్ ఇమామ్ మహమ్మద్. సాజిదుల్ ఖాదిరి. మహమ్మద్ అన్సర్. కాలేశా. రహీం ఖాన్. సుబ్బారెడ్డి. రాష్ట్ర మైనారిటీ కార్యదర్శి షాకీర్ అలీ. పట్టణ మైనార్టీ అధ్యక్షులు షేక్ షఫీ. బీసీ సెల్ అధ్యక్షులు 32 వ వార్డు టిడిపి ఇన్చార్జి పోలూరు శ్రీనివాసులు రెడ్డి. పాల్గొన్నారు. భక్తులెల్లరు విచ్చేసి స్వామివారి సేవా కార్యక్రమాలు పాల్గొని అల్లాహ్ తలా యొక్క కృపా కటాక్షములు పొంద వలసిందిగా కోరారు.



పీర్ల వేడుకల ప్రారంభంలో పాల్గొన్న తెలుగుదేశం మహిళా నేత

# శ్రీవారిని దర్శించుకున్న పలువురు ప్రముఖులు







**తిరుమల, మేజర్‌న్యూస్:** తిరుమల శ్రీవారిని పలువురు ప్రముఖులు దర్శించుకున్నారు. శనివారం ఉదయం విఐపీ విరామ సమయంలో శ్రీ శ్రీ వెధవర్ధన్ తీర్థ స్వామిజీ, కర్ణాటక ఎంపీ తేజస్వి సూర్య, తెలంగాణ ఎంపీ బలరాం నాయక్, ఎమ్మెల్యే ఆకాపాటి అమర్నాథ్ రెడ్డి, తెలంగాణ ఎమ్మెల్సీలు విఠల్ దండే, కూర రఘువుత్తం రెడ్డిలు వేర్వేరుగా కుటుంబ సభ్యులతో కలసి స్వామి వారి సేవలో పాల్గొని మొక్కులు చెల్లించుకున్నారు. దర్శన అనంతరం ఆలయంలోని రంగనాయకుల మండపంలో వేద పండితులు వేద ఆశీర్వచనం చేయగా ఆలయ అధికారులు తీర్థప్రసాదాలు అందజేశారు.

**శ్రీవారిని దర్శించుకున్న భారత మాజీ క్రికెటర్ :** తిరుమల శ్రీ వెంకటేశ్వర స్వామి వారిని భారత మాజీ క్రికెటర్ వెంకటేష్ ప్రసాద్ దర్శించుకున్నారు. శుక్రవారం సాయంత్రం తిరుమలకు చేరుకున్న ఆయన శనివారం ఉదయం వీఐపీ విరామ సమయంలో కుమారుడు ప్రిథ్వీరాజ్‌తో కలిసి స్వామి వారి సేవలో పాల్గొని మొక్కులు చెల్లించుకున్నారు. దర్శనంతరం రంగనాయకుల మండపంలో వేద పండితులు వేద ఆశీర్వచనం చేయగా ఆలయ అధికారులు తీర్థప్రసాదాలు అందజేశారు. ఆలయం వెలుపలకు వచ్చిన వెంకటేష్ ప్రసాద్ ను చూసిన అభిమానులు, శ్రీవారి భక్తులు ఆయనతో ఫోటోలు తీసుకొనేందుకు ఎగబడ్డారు. వచ్చిన ప్రతి ఒక్కరితో వెంకటేష్ ప్రసాద్ ఫోటోలు దిగారు.







# శ్రీ ధూమ్ర వారాహీ దేవి అలంకరణలో అమ్మవారు



**రామచంద్రపురం, మేజర్‌న్యూస్:** మండలంలోని రాయల చెరువు కట్ట సమీపంలో వెలసి ఉన్న శ్రీశక్తి పీఠంలో వారాహీ దేవి నవరాత్రి ఉత్సవాలు భక్తిశ్రద్ధలతో అత్యంత వైభవంగా జరుగుతున్నాయి. అమ్మవారికి శ్రీశక్తి పీఠ వ్యవస్థాపకులు జగద్గురువులు సిద్ధేశ్వరానంద భారతి మహాస్వామి వారి దివ్య ఆశీస్సులతో, శ్రీవారి ప్రత్యక్ష సమక్షంలో శ్రీ శక్తి పీఠాధీశ్వరి, మాతృశ్రీ రమ్యానందభారతీ స్వామిని వారి ఆధ్వర్యంలో అమ్మవారికి వివిధ సుగంధ భరిత పరిమళ ద్రవ్యాలతో అభిషేకాలు నిర్వహించారు. పట్టు వస్త్రాలు, వివిధ రకాల పుష్పాలతో అమ్మవారిని శ్రీ ధూమ్ర వారాహీ దేవిగా అలంకరించారు. స్వామిని అమ్మవారికి దర్బారు సేవ నిర్వహించారు. మహిళలు సుహాసిని పూజలు చేశారు. అనంతరం భక్తులకు అమ్మవారి దర్శన భాగ్యాన్ని కల్పించి తీర్థ ప్రసాదాలను అందజేశారు, నవరాత్రులలో భాగంగా కళాకారులచే సాంస్కృతిక, సంగీత కార్యక్రమాలు శ్రీ శక్తి పీఠంలో ఘనంగా నిర్వహించారు. నిరంతరం అన్నదాన కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమంలో వందలాదిమంది భక్తులు పాల్గొన్నారు.

# మహిళ మృతి కారకులను కఠినంగా శిక్షించాలి



**పెద్దపంజాణి, మేజర్‌న్యూస్:** దళిత మహిళ మృతికి కారకులైన దుర్మార్గులను కఠినంగా శిక్షించాలని జాతీయ మానవ హక్కులు, అవినీతి నిర్మూలన సంస్థ పలమనేరు బృందం ప్రభుత్వాన్ని డిమాండ్ చేసింది. శనివారం వినోద్ కుమార్ అధ్యక్షతన పలమనేరులోని సంస్థ కార్యాలయం నందు అత్యవసర సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా నాయకులు డివి మునిరత్నం, వేలాయుధం, రవికుమార్ మాట్లాడుతూ దళిత మహిళ గుండమ్మ తన రెక్కల కష్టముతో సంపాదించిన భూమిలో వాటా ఉందంటూ కర్నూలు జిల్లా ఆదోని మండలం నాగనాతనహల్లి గ్రామానికి చెందిన రాఘవేందర్ రెడ్డి, శ్రీధర్ రెడ్డి వీళ్ల అనుచరులు దౌర్జన్యంగా పొలంలోకి ప్రవేశించి ట్రాక్టర్‌తో దున్నడానికి ప్రయత్నిస్తే అడ్డుకున్న దళిత మహిళ గుండమ్మను ట్రాక్టర్‌తో తొక్కించి హత్య చేయడం పిరికిపంద చర్యగా అభివర్ణించారు. న్యాయస్థానాలను గౌరవించలేని దుర్మార్గులకు అదే న్యాయస్థానాలు శిక్ష పడే విధంగా చూడాలని కోరారు. ఈ విషయంలో పోలీసులు ప్రలోభాలకు గురికాకుండా నిష్పక్షపాతంగా దర్యాప్తు జరిపి హత్యకు పాల్పడిన దుర్మార్గులను వెంటనే న్యాయస్థానంలో ప్రవేశపెట్టాలన్నారు. అటువంటి హంతకులకు ప్రభుత్వం వత్తాసు పలకకుండా ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో సాంబశివ, శివశంకర్ తదితరులు పాల్గొన్నారు.

# చటర్జీ నగర్‌లో ముళ్ళపొదలు - చెట్లు తొలగింపు

### – తెలుగుదేశం పార్టీ నేత బొల్లినేని జగన్నాథం నాయుడు



**శ్రీకాళహస్తి రూరల్, మేజర్‌న్యూస్ :** మండలంలోని రాచగున్నేరి పంచా యతీ పరిధిలో చటర్జీ నగర్ కోళ్ల ఫారం పురవీధులలో ముళ్ల పొద లు, అడ్డుగా చేరి ప్రయా ణికులు, గ్రామస్తులు తీవ్ర ఇబ్బంది పడుతు న్నారని, రోడ్లు అన్ని గుంతల మయం అవడంతో శ్రీకాళహస్తి నియోజకవర్గ శాసన సభ్యులు బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి ఆదే శాల మేరకు రాచగున్నేరి మాజీ సర్పంచ్ బొల్లినేని జగన్నాథం నాయుడు ఆధ్వర్యంలో ముళ్లపొదలను ప్రొక్లైన్ల సాయంతో తొలగించి గుంతలమైన వీధులను మట్టితో చదును చేసి చటర్జీ నగర్‌ను అందంగా తీర్చిదిద్దంలో ప్రముఖ పాత్ర పోషించారు. గ్రామస్తులు ఎమ్మెల్యే బొజ్జల సుధీర్ రెడ్డికి, బొల్లినేని జగన్నాథం నాయుడుకు కృతజ్ఞతలు తెలియజేశారు.

# రాజనాల బండపై సత్య ప్రమాణాల జోరు

**చౌడేపల్లి, మేజర్‌న్యూస్:** మండలంలోని రాజనాలబండపై శనివారం సత్యప్రమాణాల జోరు కొనసాగింది. ఈ ప్రాంతం నుంచి కాకుండా ఇతర రాష్ట్రాల నుంచి విశేష సంఖ్యలో భక్తులు తరలివచ్చి రాజనాలపై వెలసిన ప్రసన్న ఆంజనేయస్వామికి విశేష పూజలు నిర్వహించారు. కొందరు సొమ్ము పోగొట్టుకున్న వారు ప్రమాణాలు చేయగా మరికొందరు వాయిదా వేసుకుని వెళ్లారు. అనుమానితులు అధిక సంఖ్యలో తరలివచ్చి సత్య ప్రమాణానికి సిద్ధపడ్డారు. ఆలయ ప్రధాన అర్చకుడు కృష్ణమూర్తి ఆధ్వర్యంలో స్వామివారికి ఉదయాన్నే అభిషేకము అలంకరణ గావించారు. సత్య ప్రమాణాలకు వచ్చిన భక్తులు స్వామి వారి మహిమలు తెలుసుకొని ప్రమాణాలు చేశారు. ఈ కార్యక్రమంలో టిటిడి అధికారులు స్థానికులు భక్తులు పాల్గొన్నారు.

# ఇరు వర్గాలు ఒకరిపై దాడి.. కేసు నమోదు

**చౌడేపల్లి మేజర్ న్యూస్:** మండలం లోని కొలింపల్లికి చెందిన నాగరాజు ప్రమాద వశాత్తు తన ట్రాక్టర్ తో ఒక మహిళను డీ కొట్టడం జరిగింది. ఈ సంఘటన పై రాజనాల బండపై పెద్దమనుషుల సమక్షం లో పంచాయతీ నిర్వహించారు. ఈ పంచాయతీ నిర్వహణ లో ఇరు వర్గాలు ఒకరి పై ఒకరు దాడి చేసుకున్నారు. ఈ విషయం పై ఇరువర్గాలు చౌడేపల్లి పోలీసులకు పిర్యాదులు చేశారు. ఇరు వర్గాల పై కేసు నమోదు చేస్తున్నట్లు యస్సై తెలిపారు.



# అక్కుర్తి రమేష్‌కు ఎంపీ ఎం గురుమూర్తి పరామర్శ



రమేష్‌ను పరామర్శిస్తున్న ఎంపీ ఎం గురుమూర్తి, శ్రీకాళహస్తి మాజీ ఎమ్మెల్యే మధుసూదన్ రెడ్డి

**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్:** తెలుగుదేశం పార్టీ నాయకుల దాడిలో గాయపడిన వైయస్సార్ పార్టీ నాయకులు అక్కుర్తి రమేష్ ని తిరుపతి పార్లమెంటు సభ్యులు ఎం గురుమూర్తి శ్రీ కాళహస్తి మాజీ ఎమ్మెల్యే బియ్యపు మధుసూదన్ రెడ్డి శనివారం పరామర్శించారు. శ్రీకాళహస్తి ఏరియా హాస్పిటల్ లో చికిత్స పొందుతున్న అక్కుర్తి గ్రామానికి చెందిన రమేష్‌ను తిరుపతి ఎంపీ , మాజీ ఎమ్మెల్యే పరామర్శించారు. అధికార పార్టీ దేశం దాడులు చేయడం తగదని ప్రతీకార చర్యలతో గ్రామాల్లో అశాంతి వాతావరణాన్ని సృష్టించొద్దని ఎంపీ గురుమూర్తి కోరారు. శ్రీకాళహస్తి మండలం అక్కుర్తి గ్రామంలో ఇరు పార్టీల ఘర్షణలో గాయపడ్డ వైసిపి నాయకుడు రమేష్ ఏరియా హాస్పిటల్ లో చికిత్స పొందుతుండగా తిరుపతి ఎంపీ గురుమూర్తి, మాజీ ఎమ్మెల్యే మధుసూదన్ రెడ్డి పరామర్శించారు. బాధితుడు రమేష్ ను ఘర్షణకు సంబంధించి వివరాలు అడిగి తెలుసుకున్నారు. దేశం నాయకులు కక్ష కట్టి దాడులకు పాల్పడుతున్నారని, తనను తన కుటుంబాన్ని వేధిస్తున్నారని బాధితుడు రమేష్ ఎంపీ దృష్టికి తీసుకువచ్చారు. పరామర్శ అనంతరం ఎంపీ గురుమూర్తి, మాజీ ఎమ్మెల్యే మధుసూదన్ రెడ్డి మాట్లాడుతూ రాజకీయ కక్ష సాధింపులు తగమన్నారు. గ్రామాలు ప్రశాంతంగా ఉంచాలని కక్ష సాధింపులతో దాడులు చేసుకుంటూ పోతే గ్రామాలు అశాంతికి నిలయంగా మారుతాయని ఇది మంచి పద్ధతి కాదన్నారు. పోలీసులు తక్షణం చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు.

# ఎన్‌హెచ్‌ఆర్‌సి చొరవతో మృతదేహానికి శవపంచనామ

**శ్రీకాళహస్తి రూరల్, మేజర్ న్యూస్:** జాతీయ మానవ హక్కుల సంక్షేమ సంస్థ (ఎన్.హెచ్.ఆర్.సి) నేషనల్ హ్యూమన్ రైట్స్ కౌన్సిల్ చొరవతో పోలీసులు మండల తాహసిల్దార్ పర్యవేక్షణలో శవ పంచనామ నిర్వహించారు. ఎన్.హెచ్.ఆర్.సి తెలిపిన కథనం మేరకు ఏప్రిల్ 4న వెంకటగిరి మండలం ఉప్పరపల్లి మార్గంలో రెండు ద్విచక్రవాహనాలు ఢీకొని ప్రమాదం జరిగింది. ప్రమాదానికి గురైన క్షతగాత్రులని హాస్పటల్లో చేర్పించిచికిత్స అందించారు. ప్రమాదంలో గాయపడిన నాగమల్లి బత్తేయ్య పరిస్థితి విషమంగ మారాడంతో మెరుగైన చికిత్సకోసం చెన్నైకి తరలించే సమయంలో బత్తయ్య మార్గమధ్యంలో మరణించాడు.మృతుని కుటుంబ సభ్యులు పోస్టుమార్టం విషయంలో అవగాహన లేక దహనక్రియలు చేశారు. ఆ తరువాత వారు మరణ ధృవీకరణపత్రం కోసం సచివాలయానికి వెళ్ళగా సచివాలయ సిబ్బంది బత్తయ్య ప్రమాదవశాత్తు మరణించాడు కాబట్టి పోలీసు నుండి ఎఫ్.ఐ.ఆర్. కాపీని తమకు అందజేస్తే మరణ ధృవీకరణపత్రం ఇస్తామని తెలిపారు. బాధితులకు ఏమిచేయాలో తెలియక శ్రీకాళహస్తిలో ఉన్న జాతీయ మానవ హక్కుల సంక్షేమ సంస్థ కార్యాలనికి వచ్చి జరిగిన విషయాన్ని వివరించి తమకు సహాయం చేయమని ఏపీ ఇన్చార్జ్ రవీంద్రను కోరారు. విషయాన్ని పరిశీలించిన ఏపీ ఇంచార్జ్ పోలీసువారిని సంప్రదించి జరిగిన సంఘటనలు బాధితుల పొరపాటున పోలీసు వారికి విశదీకరించడంతో వెంకటగిరి పోలీసు వారు తక్షణమే స్పందించి కేసు నమోదు చేసి ఎఫ్.ఐ.ఆర్ చేసి కేసును సమగ్ర విచారణ జరపాలని మరణించిన వ్యక్తి మృతదేహాన్ని శవపంచనామ జరిపించాలని కోరారు. జాతీయ మానవ హక్కుల సంక్షేమ సంస్థ వైద్య శాఖ, రెవెన్యూ శాఖ వారితో సంప్రదించి మృతుడు బత్తయ్య మృతదేహాన్ని శవపంచినామా చేయాలని విజ్ఞప్తి చేశారు. ప్రభుత్వాధికారులు వెంటనే స్పందించి మృతుడి స్వగ్రామం శ్రీకాళహస్తి మండలంలోని కాపు గున్నేరిలో మండల తాసిల్దార్, శ్రీకాళహస్తి ఏరియా ఆసుపత్రి వైద్యులు సతీష్ వైద్య బృందం, వెంకటగిరి పోలీస్ సిబ్బంది ఎండను సైతం లెక్కచేయకుండా రెండు నెలల క్రితం మృతిచెందిన బత్తయ్య మృతదేహానికి శవపంచనామా నిర్వహించారు.అనంతరం జాతీయ మానవ హక్కుల సంక్షేమ సంస్థ ఏపీ ఇన్చార్జ్ మాధవరపు రవీంద్ర మాట్లాడుతూ...మొదటగా తన విన్నపాన్ని మన్నించి బాధితులకు న్యాయం చేసేందుకు ముందుకు వచ్చిన ప్రభుత్వ అధికారులు సిబ్బందికి కృతజ్ఞతలు తెలిపారు . ఎవరైనా న్యాయ సహాయం కోసం తమని సంప్రదిస్తే జాతీయ మానవ హక్కుల సంక్షేమ సంస్థ తమ శక్తి వంచనలేకుండా బాధితులకు న్యాయం చేస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో జాతీయ మానవ హక్కుల సంక్షేమ సంస్థ లీగల్ అడ్వైజర్ ఉదయ్,ఎపి స్టేట్ మీడియా ఇన్చార్జ్ శివకుమార్, మండల ప్రెసిడెంట్ షామీర్ భాష గ్రామపెద్దలు మృతుని బంధువులు పాల్గొన్నారు.

# వాకాడులో దోమలు బాబాయ్ దోమలు...

### – దోమలతో అల్లాడుతున్న ప్రజలు

**వాకాడు, మేజర్‌న్యూస్:** వాకాడు గ్రామపంచాయతీ పరిధిలోని పాత దళితవాడ ప్రధాన వీధులలో ప్రజలు దోమల దెబ్బకు అల్లాడుతున్నారు. గత రెండు రోజులగా వర్షం పడుతుండడంతో సీజనల్ వ్యాధులతోపాటు, డ్రైనేజీలో మురుగునీటిలో దిబ్బలు దిబ్బలుగా దోమలు పరిస్థితి దారుణంగా ఉంది, సైడ్ కాలవల్లో కొద్దిపాటి వర్షానికి నీరు రావడంతో పాటు ఇళ్లలో నుంచి వర్షపు నీరు కూడా మురికి కాలువలులో చేరడంతో దోమకాటు దెబ్బకు తమకు ఏ రకమైన ప్రమాదకరమైన వ్యాధులు ప్రభలే అవకాశం ఉందని వాకాడు గ్రామ ప్రజలు భైమాందోళనకు గురవుతున్నారు. సైడ్ కాలువలలో మురికి గొంతులలో ఎక్కువగా చెత్త చెదారం ఉండడంతో అప్పుడప్పుడు పరిశుభ్రంగా చేద్దామని పంచాయతీ అధికారులు పట్టించుకునే దాఖలు లేవు, రోజు రాత్రి వేళలో కొద్దిపాటి వర్షం పడుతుండడంతో దోమలు బెడద ఎక్కువై డెంగీ జ్వరం మొదలకు విష జ్వరాలతో పాటు సీజనల్ వ్యాధులు వచ్చే అవకాశం ఎక్కువగా ఉంది, ఎందుకంటే దోమల గుడ్లను నివారించేందుకు పంచాయితీ అధికారులు ఎలాంటి నివారణ చర్యలు చేపట్టలేదు, కనీసం సైడ్ కలవలో బ్లీచింగ్ కూడా చల్లడం లేదు, వాకాడులోని పాత దళితవాడ, బీసీ కాలనీ, ఎస్టి కాలనీ, కొత్త దళితివాడ, టెంకాయ తోపు కాలనీలో సీజనల్ వ్యాధులు ప్రబలకుండా ఇప్పటికైనా పంచాయతీ అధికారులు స్పందించి రసాయనాలను పిచికారి చేయడం, బ్లీచింగ్ పాగింగ్ తదితర చర్యలను వెంటనే చేపట్టకపోతే అధిక శాతంలో వ్యాధులు వచ్చే అవకాశం వుంది. వాకాడు లోని పాత దళితవాడలో సైడ్ కాలువలు పూర్తిగా దెబ్బతిన్నాయి, వెంటనే దెబ్బతిన్న సైడ్ కాలులను మరమ్మతులు గానీ, కొత్తగా సైడ్ కాలువలు కానీ చేపట్టాలని గ్రామస్తులు కోరడమైనది. జిల్లా కలెక్టర్ స్పందించి మండల స్థాయి,పంచాయతీ అధికారులకు తగు చర్యలు ఇవ్వాలని వాకాడు గ్రామస్తుల కోరుతున్నారు.







## శ్రీకాళహస్తి డ్రైవింగ్ స్కూల్ వెల్ఫేర్ అసోసియేషన్ ఏర్పాటు

**శ్రీకాళహస్తి మేజర్ న్యూస్ :** తిరుపతి జిల్లా శ్రీకాళహస్తి డ్రైవింగ్ స్కూల్ వెల్ఫేర్ అసోసియేషన్ తరపన జిల్లా సెక్రెటరీగా సోంపల్లి శేఖర్ నాయుడు ఎన్నుకోవడం జరిగింది. శేఖర్ నాయుడు శ్రీకాళహస్తి పట్టణంలో శివసాయి మోటార్ డ్రైవింగ్ స్కూల్ నిర్వహింస్తున్నారు. జిల్లా సెక్రెటరీగా పదవి రావడంతో శ్రీకాళహస్తి శాసన సభ్యులు బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి గారిని మర్యాదపూర్వకంగా సాల్వతో సన్మానం చేయడం జరిగింది.

## ధర్మరాజుల ఆలయంలో పాండవుల విద్యాభ్యాసం

**కార్వేటినగరం, మేజర్‌న్యూస్:** కార్వేటి నగరంలో వెలిసిన ద్రౌపతి సమేత ధర్మరాజు ఆలయంలో తిరునాళ్లు సందర్భంగా శనివారం ఉదయం ఉదయం ఆలయంలో స్వామి అమ్మవార్లకు అభిషేకం ప్రత్యేక పూజలు నిర్వహించారు. స్వామివారి పుష్కరి నుంచి తీర్థం తీసుకొని అభిషేకం నిర్వహించారు. రాహుకాలం పూజలు కుంకుమార్చన నిర్వహించారు. మధ్యాహ్నం ఆలయం వద్ద రెడ్డమ్మ భాగవతాధారిని వారిచే పాండవుల విద్యాభ్యాస అక్రమాన్ని వడ్డీ కులస్తులునిర్వహించారు. రాత్రి వీధి నాటకం వెంకటేశ్వర నాటక కళామండలి కిరణ్ కుమార్ బృందం నిర్వహించారు. ఆలయం చుట్టూ విద్యుత్ దీపాలంకరణ ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు సోమనాథ్, ప్రధాన కార్యదర్శి హరికుమార్, కమిటీ సభ్యులు భక్తులు పాల్గొన్నారు.

## నగర పాలక సంస్థ కమిషనర్‌ను సస్పెండ్ చేయాలి

**- సిపిఐ జిల్లా ప్రధాన కార్యదర్శి నాగరాజు**



**చిత్తూరు అర్బన్, మేజర్‌న్యూస్:** చిత్తూరు నగర పాలక సంస్థలో పెద్ద ఎత్తున అవినీతికి పాల్పడిన నగర పాలక సంస్థ కమీషనర్ డా జె అరుణను వెంటనే సస్పెండ్ చేయాలని సిపిఐ జిల్లా ప్రధాన కార్యదర్శి నాగరాజు డిమాండ్ చేశారు. శనివారం సిపిఐ జిల్లా కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో నాగరాజు మాట్లాడుతూ చిత్తూరు నగర పాలక సంస్థలో గతంలో ఏ కమీషనర్ ఇంత పెద్ద ఎత్తున అవినీతికి, అక్రమాలకు పాల్పడలేదన్నారు. టిడిపి పార్టీ అవినీతి రహిత పాలన అందిస్తామని చెప్పడం తోనే ప్రజలు ఓటు వేసి గెలిపించారన్నారు. మీడియా ద్వారా కమిషనర్ అవినీతి భాగోతాలు వస్తున్నప్పటికీ స్థానిక ఎమ్మెల్యే ఎందుకు ఉపేక్షిస్తున్నారని సూటిగా ప్రశ్నించారు. కమీషనర్ అవినీతిపై పూర్తిస్థాయిలో విచారణ జరిపి సస్పెండ్ చేయాలని డిమాండ్ చేశారు.

# ఆరోగ్యానికి స్ఫూర్తి ప్రకృతి వ్యవసాయం

**- ప్రకృతి వ్యవసాయ నిపుణుడు దామోదర్ నాయుడు**



**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** మానవుల ఆరోగ్యానికి స్ఫూర్తిదాయిని ప్రకృతి వ్యవసాయ ఆధారిత పంటలని, ప్రకృతి వ్యవసాయ ఉత్పత్తులను వినియోగంతో అందరూ పరిపూర్ణ ఆరోగ్యకరమైన జీవనం సాగించాలని ప్రకృతి వ్యవసా నిపుణుడు దామోదర్ నాయుడు పిలుపునిచ్చారు. కనెక్ట్-2 ఫార్మర్ సంస్థ ఆధ్వర్యంలో తిరుపతిలో సిరి సంస్థ పేరుతో గో ఆధారిత, ప్రకృతి వ్యవసాయ రైతులచే మహతి కళాక్షేత్రంలో తలపెట్టిన రెండు రోజుల ఆర్గానిక్ మేళా శనివారం ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ఆయన ప్రధాన వక్తగా హాజరై ప్రకృతి వ్యవసాయతో ప్రాముఖ్యతను గురించి తెలియజేశారు. ప్రకృతి వ్యవసాయం చేసే విధానం, తద్వారా కలిగే ప్రయోజనాలి గురించి క్షుణ్ణంగా వివరించారు. అనంతరం తాను కనుగొన్న అటవీ జంతువుల నుంచి ఇత క్షించుకొనే టూరైట్ యంత్రాన్ని ప్రదర్శించారు. ప్రకృతి వ్యవసాయ ఆదర్శరైతు టి. నాగరాజు మాట్లాడకుం ప్రకృతి వ్యవసాయ పరిపూర్ణ ఆరోగ్యానికి మార్గదర్శకమని తెలిపారు. నేటి ఆధునిక సమాజంలో రసాయనాలతో కూడి పంటలు వినియోగంతో అనారోగ్యాలకు గురి చేస్తోందని, ఫలితంగా మనుషుల ఆయుష్షు క్షీణించి మనుగడ ప్రమాదకరంగా మారుతోందని తెలిపారు. గో ఆధారిత, ప్రకృతి వ్యవసాయంతో పంటలను పండించి వాటిని వినియోగించడం ద్వారా ఆరోగ్యకర జీవితం సుసాధ్యమవుతుందన్నారు. మాన ఆరోగ్యం చునచేతిలోనే ఉందన్న విషయాన్ని గుర్తించి ప్రతి ఒక్కరు ప్రకృతి వ్యవసాయ ఉత్పత్తులను వినియోగిస్తూ ఆరోగ్య వంతులుగా జీవించాలని కోరారు. మరో వక్త అనిల్ కంచె మాట్లాడుతూ జీరో కార్బన్ వ్యవసాయం, వాతావరణం మార్పులకు అనుగుణంగటా మన సొంత ఇంటిని సౌకర్యవంతంగా ఎలా మార్పు చేసుకోవచ్చనే విషయాలను గురించి వివరిఒంచారు. కనెక్ట్-2 ఫార్మర్ సంస్థ కోఆర్డినేటర్ రాజా మాట్లాడుతూ ఆరోగ్యకరమైన ఆర్గానిక్ ఉత్పత్తులను ప్రజలకు అందుబాటులోకి తీసుకురావడంతో పాటు గో ఆధారిత ప్రకృతి వ్యవసాయ రైతులను ప్రోత్సహిస్తూ తిరుపతిలో శని, ఆదివారం రెండు రోజుల పాటు ఆర్గానిక్ మేళా ఏర్పాటు చేశామని తెలిపారు. ఈ మేళాలో దేవీ విత్తనాలు, గో ఆధారిత వ్యవసాయ ఉత్పత్తులు, ఆయుర్వేదం, పంచగవ్య ఉత్పత్తులు, చేనేత వస్త్రాలు, చేతి వృత్తి వస్తువులు ప్రదర్శిస్తున్నట్లు తెలిపారు. ఈ అవకాశాన్ని ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలని ఆమె కోరారు. ఆర్గానిక్ మేళాలో భాగంగా తొలి రోజు పిల్లలకు మట్టి వినాయక ప్రతిమలు తయారు చేయడం, విత్తనాలతో రాఖీలు తయారీ, తాటి, కొబ్బరి ఆకులతో బొమ్మలు తయారు చేసే విధానం గురించి శిక్షణ కల్పించారు. ఈ కార్యక్రమంలో కనెక్ట్-2 ఫార్మర్ వ్యవస్థాపకురాలు శిల్ప, సభ్యులు, రైతులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## చేపల మార్కెట్ వద్ద వ్యర్థాల దుర్వాసన



**తిరుపతి ఎడ్యుకేషన్ మేజర్‌న్యూస్:** లీలామహల్ రోడ్డులో ఉన్నటువంటి మున్సిపల్ చాపల మార్కెట్ వద్ద చాపల వ్యర్థాలు ఎక్కడపడితే అక్కడ విడి చేయడంతో ఆ దుర్గంధ వాసనతో ఆ ప్రాంతమంతా కంపు కొడుతుంది. దుర్గంధపు వాసనతో పాటు వివిధ రకాల దోమలు అధికమై స్థానిక ప్రజలకు అనేక రకాలుగా ఇబ్బందులకు గురవుతున్నారు. చేపలమార్కెట్ వ్యర్థాల వల్ల చిన్నపాటి వర్షంతో విపరీతమైన పొల్యూషన్ వ్యాప్తి తో పాటు దుర్గందమైన వాసనతో అటువైపు రాలేకపోతున్నామని ప్రజలు వాపోతున్నారు. దీని ద్వారా వివిధ దోమకాటుకు గురై శంకర కాలనీ, యానాది కాలనీ, స్కావెంజర్ కాలనీ, మధురానగర్ ప్రాంతవాసులు అనారోగ్యం పాలై తీవ్ర అవస్థలు పడుతున్నారు. నగరపాలక సంస్థలో పనిచేసే కార్మికుల సైతం ఆ దుర్గంధంతో అనారోగ్యం పాలై చనిపోతున్నారు. చాపల దుర్గంధం విపరీతంగా మారడంతో స్కూల్ పిల్లలు, ముసలి వాళ్లు, వ్యాధిగ్రస్తులు ముక్కున వేలు వేసుకుంటున్నారు. ఇంత దుర్గంధం వెదజల్లుతున్న ఎంతోమంది అధికారులు మారిన చాపల మార్కెట్ పరిస్థితి మారలేదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రజలను అనారోగ్యం పాలు చేస్తున్న చాపల మార్కెట్ ఇక్కడ నుంచి తరలించి ప్రజా ఆరోగ్యాలను కాపాడాలని స్థానిక ప్రజలు వాపోతున్నారు. ఇప్పటికైనా జిల్లా అధికారులు, కార్పొరేషన్ హెల్త్ అధికారులు స్పందించి దీనికి తగిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నారు.

# తిరుపడి సిరి సంత ఆరవ ఆర్గానిక్ మేళాకు విశేష స్పందన

**- మహతిలో మొదటి రోజు దేశ విదేశాల నుంచి దాదాపు 60 రకాల స్టాల్స్ ఏర్పాటు**

**- రెండో రోజు కూడా రాష్ట్ర జిల్లా నగర మండల గ్రామ ప్రజలు, యువత మహిళలు చిన్నారులు సద్వినియోగం చేసుకోవాలి**

**- కనెక్ట్-2 సంస్థ వ్యవస్థాపక అధ్యక్షురాలు బొప్ప శిల్ప పిలుపు**






**తిరుపతి రెవెన్యూ, మేజర్‌న్యూస్:** ఆమె పుట్టింది మాత్రం ఓ మారుమూల సామాన్య రైతు కుటుంబం. చదువుకున్నది మాత్రం ఉన్నత చదువులు. కానీ చిన్ననాటి నుండి ఆమెకు సేవ తత్వం. భవిష్యత్తులో తాను కనీసం ఓ పేద వాడినైనా ఆదుకోవాలని ఓ చిరు కోరిక పుట్టింది. అదేమిటో తెలుసా. ఆరోగ్యమే మహాభాగ్యం. అనే మాట ఆమె చెవిలో పడింది. ఈ మాటను భవిష్యత్తులో తనతో పాటు తన గ్రామ ప్రజలు నగర పట్టణ జిల్లా రాష్ట్ర దేశ చివరికి విదేశాల్లో సైతం జీవించే ప్రతి జీవి ఆరోగ్యంగా ఉండాలన్నదే ఆమె జీవిత లక్ష్యం. దీంతో ఓ సంస్థకు శ్రీకారం చుట్టింది . కనెక్ట్-2 పేరుతో ఓ సంస్థను ప్రారంభించింది. ఈ సంస్థ ద్వారా ఎంతోమంది రైతులకు ఆమె నేడు ఆదర్శం అవుతుంది. అంతేకాకుండా దేశ విదేశాల్లో సైతం ఆర్గానిక్ రైతుల గొప్పతనాన్ని చాటుతోంది. కల్తీ లేని ఆహార పదార్థాలను అందించడానికి ఆమె ఓ యజ్ఞాన్ని ప్రారంభించింది. ఆ యజ్ఞంలో ఆర్గానిక్ ఆహార పదార్థాలు అంటేనే ఆమె పేరు గుర్తుకొస్తుంది. ఆమె ఎవరో కాదు. కనెక్ట్-2 సంస్థ వ్యవస్థాపక అధ్యక్షురాలు బొప్ప శిల్ప. ఆమెకు చిన్ననాటి నుండి పేరు ప్రఖ్యాతలు సంపాదించుకోవాలని తపన ఏ రోజు లేదు. అయితే ప్రతి మనిషి ఆరోగ్యంగా ఉండాలన్నదే ఆమె లక్ష్యం. దీంతో బొప్పా శిల్ప ఆర్గానిక్ మేళాను ఏర్పాటు చేస్తూ వచ్చింది. అయితే ఆమె చదువు ఉన్నత చదువులు. కానీ ఆర్గానిక్ ఫుడ్స్ కు, ఆమె చదువుకున్న ఉన్నత చదువులకు పొంతన లేదు అయినా కానీ ఏదో కొంత సామాన్య పేదవాడికి సేవ చేయాలి అనేది ఆమె తపన. దీంతో ఇప్పటివరకు ఐదు గొప్ప శిల్ప .. ఆర్గానిక్ మేళాలను ప్రారంభించి ఆరవ ఆర్గానిక్ మేళాను మహతి ఆడిటోరియంలో ఏర్పాటు చేయించింది. ఆమెతోపాటు తల్లి బొప్ప తులసి, తల్లితోపాటు చెల్లెలు వీణ ఆమె సేవలో కొంత భాగాన్ని వీరు కూడా పంచుకున్నారు. వీరి ముగ్గురితోపాటు మరో కొంతమంది వాలంటీర్లు బొప్ప శిల్పాకు చేదోడుగా నిలిచారు. దీంతో శిల్ప తిరుపతి సిరిసంత ఆర్గానిక్ మేళా పేరుతో గ్రామస్థాయి నుంచి అంతర్జాతీయ స్థాయి వరకు పేరు ప్రఖ్యాతలు సంపాదించుకుంటుంది. కానీ పేరు ప్రఖ్యాతలు సంపాదించుకోవడం కాదు అని మనిషి ఆరోగ్యంగా నిండు నూరేళ్ల పాటు జీవించాలన్నదే ఆమె జీవిత ఆకాంక్ష. ఆ దిశ గా ప్రతి సామాన్య రైతును ఆర్గానిక్ రైతుగా తయారు చేసేందుకు కంకణం కట్టుకుంది. ఇందులో భాగంగా బొప్పా శిల్ప... తిరుపడి సిరిసంత ఆర్గానిక్ మేళా కనెక్ట్-2 ఆధ్వర్యంలో ఇప్పటివరకు 6 మేళాలను ఏర్పాటు చేయించింది. ఈ మేళాలో దేశీ విత్తనాలు, గో ఆధారిత ప్రకృతి వ్యవసాయ ఉత్పత్తులు, ఆయుర్వేద, పంచగవ్య ఉత్పత్తులు, చేనేత వస్త్రాలు, చేతి వృత్తులు ఇతరత్రా ఆరోగ్యకర వస్తువులు రైతులకు, మిద్దెతోటలవారికీ ప్రకృతి వ్యవసాయంపై శిక్షణా కార్యక్రమాలు, రైతులు వారి పొలాలకు, ప్రకృతి వ్యవసాయ రైతులు గ్రూప్ ఆర్గానిక్ సర్టిఫికెట్ నమోదు యువతతో రైతులు దేశవాళీ గోవులు, ప్రకృతి వ్యవసాయం, దేశీ విత్తన ప్రాముఖ్యతపై అవగాహనా కార్యక్రమాలు. పిల్లలకు మట్టి గణపతులు బొమ్మలు తయారీ, విత్తన రాఖీలు, తాటి కొబ్బరి ఆకులతో ఆట బొమ్మలు కళాకృతుల తయారీ, ఆయుర్వేదంపై వర్క్ షాప్ లను ఏర్పాటు చేశారు. అలాగే గోఆధారిత ప్రకృతి వ్యవసాయంపై అవగాహనా కార్యక్రమం. మొదటి నెల నుండే ప్రకృతి వ్యవసాయం నుండి రైతు ఆదాయాన్ని ఎలా పొందగలరు. ఎఫ్ పి ఓ రైతన్నలచే విత్తన నిధుల ఏర్పాటుపై శిక్షణా కార్యక్రమం. 50 రకాల దేశవాళీ విత్తనాలను ఉచితంగా 25మంది చిన్న/సన్నకారు ప్రకృతి వ్యవసాయ రైతులకు పంపిణీ చేయడం జరిగింది. మొదటి రోజు ఈ మేళాకు సామాన్య రైతు నుంచి మధ్య ధనిక అని తేడా లేకుండా యువత మహిళలు చిన్నారుల నుంచి ఈ మేళాకు విశేష స్పందన లభించింది. ప్రతి ఒక్కరికి ఆర్గానిక్ మేళాలో అవగాహన శిక్షణ ఇవ్వడం పిమ్మట సర్టిఫికెట్ల ప్రధానం చేయడం కొస మెరుపు. ఇలాంటి ఆర్గానిక్ మేళాలు మరెన్నో చేయాలని ప్రతి మనిషి నిండు నూరేళ్లు జీవించే విధంగా దేశ విదేశాల వ్యాప్తంగా ఆర్గానిక్ రైతులను తయారు చేయాలని మనమందరము కూడా ఆమెకు అండగా నిలుద్దాం. ఈ కార్యక్రమంలో అమరావతి గోపాల్ రెడ్డి రాజేష్ కుమార్ ప్రవీణ్ కుమార్ రాధిక హిరా వాలంటీర్ లు, రైతులు యువత మహిళలు చిన్నారులు నగర ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.








## కేంద్ర ఐఐటిలో పెండింగ్ పనుల పరిష్కార దిశగా చర్యలు

**- జిల్లా కలెక్టర్ డా.ఎస్. వెంకటేశ్వర్**

**శ్రీకాళహస్తి, మేజర్ న్యూస్:** శ్రీకాళహస్తి నియోజకవర్గం ఏర్పేడు కేంద్ర విద్యా సంస్థ అయిన ఐఐటిని జెసి ధ్యానచంద్రతో కలిసి సందర్శించి పెండింగ్ పనుల వివరాలు తెలుసుకుని త్వరితగతిన పరిష్కారానికి చర్యలు చేపడతామని జిల్లా కలెక్టర్ డా.ఎస్. వెంకటేశ్వర్ పేర్కొన్నారు. శనివారం మధ్యాహ్నం ఏర్పేడు వద్ద గల కేంద్ర విద్యాసంస్థ ఐఐటిని కలెక్టర్ జెసితో కలిసి సందర్శించగా ప్రొఫెసర్ డా. కే.ఎన్. సత్యనారాయణ క్యాంపస్ పురోగతిపై వివరించారు. కలెక్టర్ పలు వివరాలు తెలుసుకుని, పెండింగ్ అంశాలను భూ సంబంధిత మరియు ఇతర సమస్యలను త్వరితగతిన పరిష్కరించేలా చర్యలు తీసుకుంటామని డైరెక్టర్ కు తెలిపారు. ఈ సమావేశంలో ఐఐటి డిప్యూటీ రిజిస్ట్రార్ చమన్ మెహతా, తదితర అధికారులు పాల్గొన్నారు.

## జిల్లా ఎస్పీగా ఎల్ సుబ్బారాయుడు



**తిరుపతి బ్యూరో, మేజర్‌న్యూస్:** తిరుపతి జిల్లా ఎస్పీగా ఎల్ సుబ్బారాయుడు నియమితులయ్యారు. ఈ మేరకు శనివారం పోస్ట్ ఆఫీస్ ను జిల్లా ఎస్పీగా నియమిస్తూ రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి నిరబ్ కుమార్ ఉత్తరోలు జారీ చేశారు. జిల్లా ఎస్పీగా పనిచేస్తున్న హర్షవర్ధన్ రాజు బదిలీపై వైయస్సార్ కడప జిల్లాకు వెళ్లారు. తెలంగాణ క్యాడర్ 2013 బ్యాచ్ కు చెందిన ఎల్ సుబ్బారాయుడు 2014- 19 మధ్యకాలంలో సీఎం చంద్రబాబు నాయుడుకు భద్రత అధికారిగా వ్యవహరించారు. సుబ్బరాయుడు స్వస్థలం అనంతపురం జిల్లా బండమీద పల్లి గ్రామం ఆయన ఈ మేరకు ఆయన త్వరలో బాధితులు చేపట్టనున్నారు.

## 16వ తేదీ శ్రీవారి ఆలయంలో బ్రేక్ దర్శనాలు రద్దు

**తిరుమల, మేజర్ న్యూస్:** తిరుమల శ్రీవారి ఆలయంలో జూలై 16న సాలకట్ల ఆణివార ఆస్థానం నిర్వహిస్తారు. ఈ నేపథ్యంలో జూలై 16న బ్రేక్ దర్శనాలను టీటీడీ రద్దు చేసింది. ఈ కారణంగా జూలై 15వ తేదీ సిఫారసు లేఖలు స్వీకరించబడవు. ఈ విషయాన్ని భక్తులు గమనించాలని కోరడమైనది.

## వైభవంగా శ్రీకల్యాణ వేంకన్న పార్వేట ఉత్సవం

**చంద్రగిరి, మేజర్ న్యూస్:** శ్రీనివాసమంగాపురంలో వెలసిన శ్రీ కల్యాణ వేంకటేశ్వరస్వామి పార్వేట ఉత్సవం శ్రీవారి మెట్టు సమీపంలో శనివారం అంగరంగ వైభవంగా జరిగింది. ఈ సందర్భంగా ఆలయంలో వేకు జామున స్వామి వారిని సుప్రభాత సేవతో మేల్కొల్పి నిత్య కట్ల కైకరియా సేవలు ఆగమ శాస్త్రోతకంగా నిర్వహించారు. ఉదయం 11 గంటలకు ఆలయం నుంచి ఉత్సవమూర్తుల ఊరేగింపు శ్రీవారిమెట్టు సమీపంలోని పార్వేట మండపానికి చేరుకుంది. ఉత్సవమూర్తులు శ్రీనివాస మంగాపురం నుంచి శ్రీవారి మెట్టు పార్వేటి మండపానికి తీసుకెళు తుంటే స్థానికులు పెద్ద ఎత్తున భక్తులకు మజ్జిగ, అన్న ప్రసాదాలు పంపిణీ చేశారు. స్థానికి అక్కడ క్షేమతలిగ నివేదన చేసి పార్వేట ఉత్సవం నిర్వహించారు. ఇందులో దుష్టశిక్షణ కోసం స్వామివారు మూడు సార్లు బల్లెంను ప్రయోగించారు. ఆస్థానం అనంతరం సాయంత్రానికి స్వామివారి ఉత్సవమూర్తులను తిరిగి ఆలయానికి తీసుకువస్తారు. ఈ సందర్భంగా టీటీడీ అన్నమాచార్య ప్రాజెక్టు ఆధ్వర్యంలో కళాకారులు భక్తి సంకీర్తనలు ఆలపించారు. భజన బృందాలు భజనలు, కోలాటాలు చేశారు. అనంతరం భక్తులకు అన్నప్రసాదాలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ ప్రత్యేక శ్రేణి డెప్యూటీ ఈవో వరలక్ష్మి, ఏఈఓ గోపినాథ్, సూపరింటెండెంట్లు చెంగల్రాయలు, వెంకట స్వామి, టెంపుల్ ఇన్స్పెక్టర్ కిరణ్ కుమార్ రెడ్డి పాల్గొన్నారు.



# శ్రీవారి భక్తులకు మరింత పారదర్శకంగా దర్శనం, వసతి

**- మధ్యవర్తులు, దళారీల బెడద లేకుండా టీటీడీ చర్యలు**

**- టిటిడి ఈవో శ్యామలరావు**

**తిరుమల, మేజర్ న్యూస్:** దేశ విదేశాల నుండి ప్రతిరోజు తిరుమల శ్రీవారి దర్శనానికి విచ్చేసే భక్తులకు టీటీడీ కల్పిస్తున్న దర్శనము, వసతి తదితర సేవలు దళారుల ప్రమేయం లేకుండా, మరింత పారదర్శకంగా నేరుగా అందించేందుకు టీటీడీ చర్యలు తీసుకుంది. ఇందులో భాగంగా టీటీడీ భక్తులకు ఆఫ్‌లైన్ (కౌంటర్ సేవలు), ఆన్‌లైన్ (వెబ్ పోర్టల్) రెండింటిలోనూ అందించే సేవలను అనేక మంది మధ్యవర్తులు భక్తులను మోసం చేసి, భారీ మొత్తంలో డబ్బులు వసూలు చేస్తున్నారు. గత ఏడాది కాలంగా ఆన్‌లైన్‌లో (రూ.300 ప్రత్యేక ప్రవేశ దర్శనం, డిప్, వసతి, ఆర్జిత సేవాలు, వర్చువల్ సేవలు మొదలైనవి), ఆఫ్‌లైన్ లో (ఎస్ ఎస్ డి టోకెన్లు, వసతి) తదితర సేవల బుకింగ్‌లపై ఇటీవల టీటీడీ విచారణ జరిపింది. ఇందులో ఒకే మొబైల్ నంబర్, మెయిల్ ఐడీలు ఉపయోగించి మధ్యవర్తులు బల్క్ బుకింగ్ పొందినట్లు విచారణలో తెలిసింది.



**మోసపూరిత బుకింగ్‌లపై విచారణ...**

ఈ ఏడాది తిరుమలలో కరెంట్ బుకింగ్‌లో ఒకే మొబైల్ నంబర్‌తో 110 గదులు, 124 బుకింగ్స్ సంబంధించి 12కు పైగా గదులు పొందినట్లు అధికారుల విచారణలో నిర్ధారణ అయింది. అదేవిధంగా ఆన్‌లైన్ బుకింగ్‌లో ఒకే మొబైల్ నంబర్‌ను ఉపయోగించి 807 వసతి బుకింగ్‌లు, ఆన్‌లైన్ ఒకే ఇమెయిల్ ఐడిని ఉపయోగించి 926 వసతి బుకింగ్‌లు,ఒకే మొబైల్ నంబర్‌ని ఉపయోగించి ఒక సంవత్సరంలో 1,279 డిప్ రిజిస్ట్రేషన్‌లు,ఒకే మెయిల్ ఐడిని ఉపయోగించి ఒక సంవత్సరంలో 48 డిప్ రిజిస్ట్రేషన్‌లు, ఒకే ఐడి ప్రూఫ్‌ని ఉపయోగించి 14 ఎస్ఎస్‌డి సర్వ సర్వదర్శనం టోకెన్‌లు పొందినారు. భక్తులకు మధ్యవర్తుల ప్రమేయం లేకుండా, టీటీడీ అందిస్తున్న సేవలలో పారదర్శకతను మరింతగా పెంచేందుకు అధికారులు చర్యలు తీసుకున్నారు. ఈ సేవలను మరింత మెరుగుపరిచి ఆఫ్‌లైన్‌లో, ఆన్‌లైన్‌లో టికెట్లు పొందే దళారులు, మధ్యవర్తులపై టీటీడీ చర్యలు చేపట్టింది. ఇందులో బల్క్ బుకింగ్‌లకు ఉపయోగించే మొబైల్ నంబర్‌లు, మెయిల్‌లు, ఐడి ప్రూఫ్‌లు రద్దు చేశారు. ఫేక్ మొబైల్ నెంబర్లు, మెయిల్ ఐడిలు, ఐడి ప్రూఫ్‌లు ఉపయోగించి ఇప్పటికే బుక్ చేసిన సేవలను ఉపయోగించడానికి అనుమతించబడవు. బుకింగ్ రద్దు అయినట్లు రిజిస్టర్డ్ మొబైల్ నంబర్‌కు తెలియజేయబడుతుంది. నిజమైన యాత్రికులు ఫేషియల్ రికగ్నిషన్ సిస్టమ్‌ను ఉపయోగించి మధ్యవర్తి లేకుండా సేవను నేరుగా పొందేలా టీటీడీ కార్యాచరణ రూపొందిస్తుంది. దళారులు ఫేక్ మొబైల్, మెయిల్, ఐడి ప్రూఫ్‌లను ఉపయోగించి చేసిన బుకింగ్‌లపై కఠినమైన ఆంక్షలు విధించారు. సరైన ధృవీకరణ కోసం ఆధార్ సేవలను ఉపయోగించేలా టీటీడీ ప్రయత్నాలు చేపడుతోంది. ఈ కార్యక్రమంలో టిటిడి ఈవో శ్యామలరావు జేఈవో గౌతమి పాల్గొన్నారు.

## లంకి వారిపల్లిలో శ్రీ బాల గుర్రప్ప స్వామివారి ఆలయంలో వైభవంగా బ్రహ్మోత్సవాలు

**- బ్రహ్మోత్సవాలలో పాల్గొన్న చంద్రగిరి ఎమ్మెల్యే పులివర్తి నాని..**

**చంద్రగిరి, మేజర్ న్యూస్:** చిన్న గొట్టిగల్లు మండలం, చిన్న గొట్టిగల్లు పంచాయతీ లంకిపల్లి వారిపల్లి గ్రామంలో ఈనెల 8వ తేదీ నుంచి 19వ తేదీ వరకు వైభవంగా శ్రీ బాల గుర్రప్ప స్వామివారి బ్రహ్మోత్సవాలు జరుగుతున్నాయి. బ్రహ్మోత్సవాలకు చంద్రగిరి ఎమ్మెల్యే పులివర్తి నానిని చిన్న గొట్టిగల్లు మండల ఉమ్మడి పార్టీ నాయకులు, కార్యకర్తలు, గ్రామస్తులు, ఆలయ కమిటీ పెద్దలు ఆహ్వానించారు. వీరి ఆహ్వానం మేరకు ఎంఎల్ఏ శనివారం సాయంత్రం శ్రీ బాల గుర్రప్ప స్వామివారి ఆలయానికి చేరుకున్నారు. ఆలయానికి చేరుకున్న ఎమ్మెల్యే పులివర్తి నానికి మండల కార్యకర్తలు నాయకులు ఘన స్వాగతం పలికారు. మేళ తాళాలతో, మంగళ వాయిద్యాలతో, మహిళలు మంగళహారతులతో, యువత తపాకాయలు కాలుస్తూ ఆలయ పూజారులు పూర్ణకుంభంతో పులివర్తి నానికి ఘన స్వాగతం పలికారు. ఆలయ కమిటీ సభ్యులు పూజారితో పులివర్తి నానికి తలపాగా చుట్టి





కండువా కప్పి పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. ఎమ్మెల్యే ప్రత్యేక పూజలు నిర్వహించి మొక్కులు చెల్లించుకున్నారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ ఆలయ పూజారి భక్తిశ్రద్ధలతో పూజలు నిర్వహించి ఐదు కలిశాలకు ప్రత్యేకంగా కలిశాలను అలంకరించి పూజలు నిర్వహించి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి శ్రీ శ్రీ శ్రీ బాల గుర్రప్ప స్వామి, అంకమ్మ, వెంకటేశ్వర స్వామి, ఓరుగంటి ఎల్లమ్మ, సుబ్రమణ్యం స్వామి ఐదుగురు దేవతామూర్తులను కలిశాలతో ప్రతిష్ఠించి బ్రహ్మోత్సవాలు నిర్వహిస్తారు. భక్తి శ్రద్ధలతో పూజలు నిర్వహిస్తారు. అటువంటి పవిత్రమైన రోజు దర్శనం చేసుకోవడం ఎంతో అదృష్టంగా భావిస్తున్నానని పులివర్తి నాని తెలిపారు. ఆలయ అర్చకులు పులివర్తి నానికి తీర్థ ప్రసాదాలు అందజేసి ఆశీర్వదించారు. ఈ బ్రహ్మోత్సవాలలో ఎమ్మెల్యే వెంట ఉమ్మడి పార్టీ నాయకులు, కార్యకర్తలు, గ్రామస్తులు, అభిమానులు ఉన్నారు.

## పంచాయతీల అభివృద్ధికి రూ.250 కోట్లు నిధులు

**- చంద్రబాబు పవన్ కు సింగంశెట్టి కృతజ్ఞతలు**

**తిరుపతి ఎడ్యుకేషన్ మేజర్‌న్యూస్ :** రాష్ట్రంలోని పంచాయతీల అభివృద్ధికి సర్పంచుల పంచాయతీల నిధులు కింద 250 కోట్లు రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసింది. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ కు రాష్ట్ర పంచాయతీరాజ్ ఉపాధ్యక్షులు సింగంశెట్టి సుబ్బరామయ్య కృతజ్ఞతలు తెలిపారు. ఈ మేరకు సీఎం చంద్రబాబును శనివారం విజయవాడలో మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్చం అందించి శ్రీవారి తీర్థప్రసాదాలుతో ఘనంగా సత్కరించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఇందులో ఎల్ఐసి సురేష్ కుమార్ పాల్గొన్నారు.



జనం కోసమే సూర్య

మీ అభిప్రాయాలే మా కథనాలు
నేటి దినపత్రిక సూర్యకు పాఠకులే మార్గ దర్శకులు, ప్రచురితమయ్యే ప్రతి కథనం, రోజువారి వార్తలపై మీ అభిప్రాయాలను మా దృష్టికి తీసుకువస్తే మరింత శ్రద్ధగా మీ అందరి ఆదరణ పొందేలా కృషి చేస్తామని ముకుళిత హస్తాలతో వేడుకుంటున్నాం.
మరింత సమాచారం అందించాల్సిన వారు ఎప్పుడైనా మీ అభిప్రాయాలను క్లుప్త ంగా తెలియచేయాలని, మీకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటామని తెలియచేస్తున్నాం.

కె.సురేష్‌బాబు (బ్రాంచ్ మేనేజర్) ఫోన్ నెంబర్ : 9346318232
ఎన్.లక్ష్మినారాయణ (రీజనల్ మేనేజర్) ఫోన్ నెంబర్ : 6301107116